

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే సాక్ష్యం

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా. అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 274 శనివారం 03 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు



- మండే ఎండల వేళ ఐఎండి గుడ్‌న్యూస్
- కేరళలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు
- అక్టోబర్ 4- 6 మధ్య భారీ వర్షాలకు అవకాశం
- తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటకలోనూ వానలు
- ఏపీ, రాయలసీమలో బలమైన ఈదురుగాలుల హెచ్చరిక

రతనాల సీమగా రాయలసీమ



- అనంత్ అంబానీ తెలుగు బిడ్డ.. మనందరి ముద్దు బిడ్డ
- ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయంలో మార్పులకు నాంది
- సీఎం చంద్రబాబు వెల్లడి
- రైతుల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్
- రూ.1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మదనపల్లె

ఇవాళ్టి నుంచి అనంత్ అంబానీ తెలుగు బిడ్డ.. మనందరి ముద్దు బిడ్డ. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయ రంగంలో పెనుమార్పులకు నాంది పలుకుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడిం చారు. అన్నమయ్య జిల్లా- మదనపల్లెలో అంతర్జాతీయ ఉద్యాన కేంద్రం, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సీమ చరిత్రలో అక్టోబర్ 2, 2026 నిలిచిపోతుంది. రాయలసీమను రతనాల సీమగా చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం. అన్నదాతకు ఉపయోగపడేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్. ఐఐవీలో మేనేజ్ మెంట్ లీడర్లు, ఐఐఖీ టెక్నాలజీ నిపుణులు తయారవుతారు. అనంత్ అంబానీ ఏ ప్రాజెక్ట్ చేపట్టినా జయప్రదం చేసేవరకూ వదిలిపెట్టరు. మోదీ సహకారంతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చబోతున్నాం. - మిగతా3లో

ఉపాధ్యాయుల కేడర్ ఖరారు

- జిల్లా స్థాయిలోనే ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు
- 95 శాతం పోస్టులు స్థానికులకే
- రాష్ట్రంలో ఉపాధ్యాయుల కేడర్, స్థానికతను నిర్ధారిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు, వారి సమాన కేడర్ ఉద్యోగులను జిల్లా కేడర్‌గా ప్రభుత్వం ప్రకటించింది.

అమరావతి

రాష్ట్రంలో ఉపాధ్యాయుల కేడర్, స్థానికతను నిర్ధారిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వులు-2025 కు అనుగుణంగా సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు, వారి సమాన కేడర్ ఉద్యోగులను జిల్లా కేడర్‌గా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు నిబంధనలను నిర్దేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి.సాయి ప్రసాద్ వేర్వేరు జీవోలు విడుదల చేశారు.

మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలల్లో పనిచేసే 23 రకాల టీచర్లను జిల్లా కేడర్‌లో చేర్చారు. ఇందుకు సంబంధించి - మిగతా3లో



జాతిపితకు ఘన నివాళి

- మహాత్మా గాంధీకి ప్రధాని మోదీ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నివాళి
- రాజ్‌ఘాట్‌లో బాపూజీకి అంజలి ఘటించిన ప్రధాని మోదీ
- నివాళులర్పించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓం బిర్లా
- విజయ్‌ఘాట్‌లో శాస్త్రికి నివాళు లర్పించిన ప్రధాని, ప్రముఖులు

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

- కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్
- ముంబయి శివాజీ పార్క్‌లో భారీ నిరసన
- ముంబయి శివాజీ పార్క్ కేంద్రంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- సీజేపీకి వ్యతిరేకంగా ముంబైలోనే జెన్ నెక్ట్స్ ముంబై బృందం కూడా ఆందోళనలు



పరిశుభ్రంగా ఉండాలంటే సామాజిక బాధ్యత రావాలి



- పరిశుభ్రత సామాజిక బాధ్యత.. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర
- చెత్తను సమస్యగా చూడడం లేదు
- సంపదగా మార్చుకునే విధానం ఉంది
- విజయవాడ ఏ కన్వెన్షన్‌లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం చంద్రబాబు
- స్వచ్ఛత అనేది ప్రజల జీవనంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు పిలుపు
- రాష్ట్రంలో జీరో గార్బేజ్ కోసం కృషి చేస్తున్నాం
- శుభ్రత విషయంలో రెండేళ్లుగా మార్పు కనిపిస్తోంది
- స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో మన పట్టణాలు, గ్రామాలు అద్భుతమైన ప్రతిభ కనపరుస్తున్నాయి

అమరావతి

స్వచ్ఛత అనేది ప్రజల జీవనంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత అనుకునే ధోరణి మారాలని సూచించారు. ప్రజల ఆలోచనా విధానం కూడా స్వచ్ఛంగా ఉండాలని అన్నారు. విజయవాడ ఏ-కన్వెన్షన్‌లో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం పాల్గొన్నారు. స్వచ్ఛ గ్రామాలు, పట్టణాలు సంస్థలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. అదేవిధంగా నెట్ జీరో అంశంపై ఐఐటీ కాన్పూర్-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మధ్య సీఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం జరిగింది.

ఈ క్రమంలో సీఎం మాట్లాడుతూ చెత్తను సమస్యగా ప్రభుత్వం చూడటం లేదని దాని నుంచి సంపద సృష్టించే విధానాలను అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో జీరో గార్బేజ్ కోసం కృషి చేస్తున్నామని, శుభ్రత విషయంలో రెండేళ్లుగా మార్పు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో మన పట్టణాలు, గ్రామాలు అద్భుతమైన ప్రతిభ కనపరుస్తున్నాయని తెలిపారు. 22 విభాగాల్లో, 130 రాష్ట్రస్థాయి అవార్డులు, 2044 జిల్లా స్థాయి అవార్డులు ఇస్తున్నామని అలానే స్వచ్ఛ - మిగతా3లో



కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- 'సర్'లో తొలగించిన అర్హులను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు
- దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా విపక్షాలు నిరసనలు
- దీంతో కీలక ప్రకటన చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- సర్ ప్రక్రియలో తొలగించిన అర్హులైన ఓటర్లను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ

అమరావతి సురక్షితమైనది

- నిర్మాణాలు పూర్తయితే చుక్క నీరు నిలబడదు
- రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ
- నెదర్‌ల్యాండ్ ఇంజనీర్ల సహాయంతో డిజైన్
- 200 సంవత్సరాల వర్షపు నమోదు ఆధారంగానే డిజైన్

అమరావతి

ఇటీవల కురిసిన వర్షానికి అమరావతి మునిగిపోతుందని కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ మండిపడ్డారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కొద్దిమేర నీరు నిల్వ ఉందని, అలాగే వాగుల్లో ఉన్న నీటిని ముంపుగా చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాలు పూర్తయితే అమరావతిలో ఎక్కడా చుక్క నీరు నిలబడదని స్పష్టం చేశారు. గుం టూరు జిల్లా పొన్నూరులో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మీడియాతో మాట్లాడారు. నెదర్‌ల్యాండ్ - మిగతా3లో



హైదరాబాద్-విజయవాడ హైవేపై నిర్మాణ పనులు

రహదారులపైనే సగం గడిచిపోతున్న 'లాంగ్ వీకెండ్'!

వారాంతపు రోజులు, వరుస సెలవులు వచ్చినప్పుడు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. వాహనాల రద్దీ పెరగడంతో పాటు హైవేపై బ్లాక్‌స్పాట్లలో అండర్‌పాస్ వంతెనలు, సర్వీసు రోడ్ల నిర్మాణాల్లో జరుగుతున్న జాప్యమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. యాదాద్రి-భువనగిరి జిల్లా దండుమల్కాపురం పరిధిలో గుంతలుగా మారిన టోల్ రోడ్డును పూర్తిగా తొలగించి కొత్తగా తారు వేస్తున్నారు. ఇక్కడ రోడ్డు పనులు జరగుతున్న నేపథ్యంలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయి. శుక్రవారం గాంధీ జయంతి, శని, ఆదివారాలు సెలవు కావడంతో గురువారం సాయంత్రం నుంచే భాగ్యనగర వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. వాహనాలను సర్వీస్ రోడ్డు మీదుగా పంపించడం, వాహనాలు అకస్మాత్తుగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ తరచూ కిలోమీటర్ల పొడవున నిలిచిపోతుంది.



కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

హైదరాబాద్ - విజయవాడ హైవేపై గురువారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. వరుసగా మూడు రోజులు సెలవుల నేపథ్యంలో ప్రజలు సొంతూళ్లకు ప్రయాణమవగా, హైవే వెంట రోడ్డు పనులు జరుగుతుండటంతో రద్దీ పెరిగింది. చౌటుప్పల్ మండల పరిధిలోని తూప్రాన్ పేట - కొయ్యలగూడెం మధ్య భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ఆ ప్రాంతంలో ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ నెమ్మదిగా ముందుకు కదిలింది.

ఒకే రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు

తూప్రాన్‌పేట నుంచి బొర్రలగూడెం వరకు నేషనల్ హైవేపై తారు వేసే పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి విజయవాడ ప్రయాణించే వాహనాలు హైదరాబాద్ వైపు ప్రయాణించే రోడ్డులోనే మళ్లించారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారింది. ఈ రహదారిపై రోజుకు దాదాపుగా 40 వేల వాహనాలు రాకపోక లు సాగిస్తుంటాయి. విజయవాడ వైపు వెళ్లే రహదారిపై నిర్మాణ పనులు జరుగుతుండటంతో అటువైపు వెళ్లే 20 వేల వాహనాలను దారి మళ్లించడంతో రద్దీ ఏర్పడింది.

వీలైనంత వేగంగా పరిష్కరించాలి

హైదరాబాద్ వైపు వెళ్లే రోడ్డు పైనే తాత్కాలిక బారికేడ్లను ఏర్పాటు చేసి విజయవాడ వైపునకు కూడా ఎదురెదురుగా వాహనాలను నడిపిస్తున్నారు. ఈ రోడ్డు సరిపోకపోవడంతో తూప్రాన్‌పేట నుంచి బొర్రలగూడెం వరకు నాలుగు కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు గంటన్నరకు పైగా సమయం పడుతోంది. చౌటుప్పల్ పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండడంతో ఇక్కడ సైతం ట్రాఫిక్ రద్దీ కొనసాగుతోంది. నిర్మాణ పనులు వేగవంతం చేసి ట్రాఫిక్ సమస్యను వీలైనంత వేగంగా పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.కొనసాగుతోంది. నిర్మాణ పనులు వేగవంతం చేసి ట్రాఫిక్ సమస్యను వీలైనంత వేగంగా పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

రతనాల సీమగా రాయలసీమ

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రానికి ఏది కావాలని కోరినా అన్నింటికీ నిర్మలా సీతారామన్ డబ్బులు ఇస్తున్నారు. విశాఖ ఉక్కుకు డబ్బులిచ్చి నిలబెట్టిన వ్యక్తి నిర్మలా సీతారామన్. రాయలసీమ కరువు సీమ కాదు.. సిరుల సీమ అనంత్ అంబానీ పారిశ్రామికవేత్తనే కాదు.. ప్రకతి ప్రేమికుడు. తిరుమల శ్రీవారిపై ప్రేమతో ఎలక్ట్రిక్ బస్సులు ఇచ్చారు అని అన్నారు. రాయలసీమ పండించిన పండ్ల ఉత్పత్తులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రిలయెన్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అనంత్ అంబానీకి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన్న గాంధీజీ మాటల్ని నిజం చేస్తూ రాయలసీమలో చారిత్రక కార్యక్రమం ప్రారంభించుంటున్నాం. రైతుల ఆదాయం పెరిగి రాయలసీమ రైతులకు ప్రయోజనం కలుగుతుంది. సీమ దశాదిశా మార్చే గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ ప్రపంచానికే ఫ్రూట్ బౌల్ గా మారుతుంది. కేంద్ర సహకారంతో రూ.40 వేల కోట్లు, ప్రైవేటు పెట్టుబడులు రూ.60 వేల కోట్ల వ్యయం చేసేలా ప్రణాళికలు. ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమలోని మొత్తం 10 జిల్లాల్లో 5,860 గ్రామాలు 201 క్లస్టర్లుగా అభివద్ధి చేస్తున్నాం. 6 లక్షల ఎకరాల్లో అదనంగా ఉద్యాన సాగు విస్తరించేలా కార్యక్రమం చేపడుతున్నాం. ప్రాథమిక రంగం వద్ధిలో ఉద్యాన రంగానిదే కీలకమైన పాత్ర. లక్షన్నర కోట్ల మేర జీవీఏ వచ్చింది. రిలయన్స్ ఈడీ అనంత్ అంబానీ వంతారా ద్వారా జంతుప్రేమికుడిగా సేవలు అందిస్తున్నారు. తిరుమల శ్రీవారిపై భక్తితో ఈవీ బస్సులు కూడా అనంత్ అంబానీ సమకూర్చారు. సీడ్ టు షిప్మెంట్ సహా అగ్రిటెక్ లాజిస్టెక్స్, అగ్రి ఇన్ ఫ్రా లాంటి విధానాల ద్వారా రైతులకు సహకారం అందిస్తాం అని సీఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రైతుల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు -- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

రైతుల అవసరాలకు అనుగుణంగా ఆలోచన చేసి కేంద్రం వివిధ పథకాలు అమలు చేస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా మదనపల్లెలో గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ అంకురార్పణ, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. స్వదేశీ--స్వరాజ్యం అన్న గాంధీజి, జై జవాన్-- జైకిసాన్ అన్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని రాయలసీమలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కతం అవుతోంది. రైతుల గురించి ఆ మహనీయులు ఆలోచన చేశారు. అటల్ బిహారీ వాజ్ పేయి లాంటి నేతలు బాటలు వేశారు. అదే కోవలో ప్రధాని మోదీ కూడా కిసాన్ సమ్మాన్ నిధి, ఎరువుల కొరత లేకుండా చూస్తున్నారు. యుద్ధ సంక్షోభం ఉన్నా ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. యూరియా బస్తా ధర అంతర్జాతీయంగా రూ.3వేలు ఖర్చు అవుతోంది. కానీ కేవలం రూ.3 వందలకే రైతులకు అందిస్తున్నాం. ప్రతీ బస్తాకూ కేంద్రం రూ.2700 సబ్సీడీని భరిస్తోంది. వాతావరణాన్ని తట్టుకునేలా కొత్త వంగడాలు కూడా తీసుకువచ్చాం. గోబర్ధన్ విధానం ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తి చేసే వ్యవస్థను, పీఎం కుసుమ్ యోజన ద్వారా సోలార్ పంపుసెట్లు ఇస్తున్నాం. రైతులకు పంట నష్టం రాకుండా కిసాన్ ఇన్సూరెన్స్ స్కీమ్ కూడా ప్రధాని మోదీ అమలు చేస్తున్నారు. ఆక్వా రైతులకు, పశువుల పెంపకానికి కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పథకాలు అందిస్తున్నాం. ఏపీలోని పది జిల్లాలు ప్రపంచ ఉద్యాన కేంద్రంగా మార్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కషి చేస్తున్నాయి. నేను ఆంధ్రప్రదేశ్ కు కోడలిని, అడబిడ్డను కాదు. రాష్ట్రం గురించి నాకు ప్రేమ ఉంది. గుజరాత్ నుంచి వచ్చిన అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్ బిడ్డగా నన్ను స్వీకరించాలని వినయంగా కోరారు. సీఎం చంద్రబాబు కూడా ఆయన్ను ఏపీ బిడ్డగా వ్యవహరిస్తూ మాట్లాడారు నాకు చాలా అనందం వేసిందని ఆమె పేర్కొన్నారు.

రూ.1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ -- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్పు చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వెల్లడించారు. అన్నమయ్య జిల్లా-- మదనపల్లెలో అంతర్జాతీయ ఉద్యాన కేంద్రం, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గతంలో రాయలసీమ ప్రాంతంలో ఫ్యాక్షనిక్షల్లో పచ్చని చెట్లను సైతం నరికేసిన పరిస్థితి. ఇప్పటి వరకూ యాపిల్ అంటే కాశ్మీర్ అనే జ్ఞప్తికి వచ్చేది. అలాంటి పరిస్థితి నుంచి ఇప్పుడు రాయలసీమలోనూ యాపిల్స్ పండిస్తున్న రైతుల కషి, పట్టుదల అనిర్వచనీయం. రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. పల్లెపండుగ 3.0 ద్వారా పెద్ద ఎత్తున గ్రామీణ ప్రాంతాల్లో పనులు చేపట్టాం. ప్రాజెక్టు జలధార ద్వారా జల సంరక్షణకు చర్యలు చేపట్టాం. రాయలసీమలో భూగర్భ జలాలు 3 మీటర్ల మేర సగటున పెరిగాయి. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఉద్యాన పంటల సాగుకు అనుకూలమైన వాతావరణ ఏర్పడింది. మామిడి, దానిమ్మ, అరటి, అవకాడో, స్వీట్ యాపిల్, బెర్రీస్ లాంటి వివిధ పంటలను సాగు చేసి ఎగుమతి చేసేలా ఈ కేంద్రం పనిచేస్తుంది. రూ.40 వేల కోట్ల ప్రభుత్వ వ్యయం, రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులతో 201 క్లస్టర్లలో ఈ ప్రణాళిక అమలు అవుతుంది. ఉమ్మడి ప్రకాశం, రాయలసీమలోని మొత్తం 10 జిల్లాల్లో ఉద్యాన హబ్ ను తయారు చేసేలా సాగునీరు, రహదారులు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పొలానికి నీరుండాలి, మార్కెట్ కు రోడ్డు ఉండాలి, ప్రాసెసింగ్ జరగాలి, అందుకే ఫుడ్ ప్రాసెసింగ్ సహా మార్కెట్ ఇంటెలిజెన్స్ పై రైతులకు సహకారం అందించేలా ఈ ప్రణాళిక రూపొందిందని అన్నారు.ఉమ్మడి ప్రకాశం, రాయలసీమలోని మొత్తం 10 జిల్లాల్లో ఉద్యాన హబ్ ను తయారు చేసేలా సాగునీరు, రహదారులు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పొలానికి నీరుండాలి, మార్కెట్ కు రోడ్డు ఉండాలి, ప్రాసెసింగ్ జరగాలి, అందుకే ఫుడ్ ప్రాసెసింగ్ సహా మార్కెట్ ఇంటెలిజెన్స్ పై రైతులకు సహకారం అందించేలా ఈ ప్రణాళిక రూపొందిందని అన్నారు.

విధులకు డుమ్మా - 70 మంది వైద్యులపై వేటు

ప్రభుత్వ వైద్య వృత్తిని కేవలం హోదా కోసం వాడుకుంటూ, క్షేత్రస్థాయిలో విధులకు మాత్రం సుదీర్ఘకాలంగా గైర్హాజరవుతున్న ప్రైవేట్ ప్రాక్టీస్ వైద్యులపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా, ఏళ్ల తరబడి విధులకు ముఖం చాటేసిన 70 మంది వైద్యులపై ఏపీ ప్రభుత్వం ఉద్వాసన పలికింది. వీరేకాక వివిధ దశల్లో మరో 193 మంది పైనా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. వైద్యుల గైర్హాజరును ఉపేక్షించవద్దని అధికారులకు మంత్రి సత్యకుమార్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. డీఎంఈ, డీఎస్‌హెచ్‌ఎస్‌లు తమ నివేదికను మంత్రికి అందజేశారు. దీంతో సుదీర్ఘకాలంగా అనధికారికంగా గైర్హాజరవుతున్న వైద్యులపై ప్రభుత్వం వేటు వేసింది. ఏడాదికి పైగా అనధికారికంగా విధులకు గైర్హాజరైన సివిల్ అసిస్టెంట్ సర్జన్ హోదా కలిగిన 70 మందిని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీఎస్?హెచ్) శాఖ పరంగా విధుల నుంచి తొలగించింది. వీరిలో గైనకాలజిస్టులు, ఈఎన్‌టీ, జనరల్ మెడిసిన్ తదితర కీలక స్పెషాలిటీ వైద్యులు ఉన్నారు.

193 మందిపై చర్యలకు ఆదేశాలు

ఏపీసీఎస్ రూల్స్-1991, రూల్ నంబర్ 20 ప్రకారం వీరికి సంజాయిషీ నోటీసులు జారీ చేసి, అన్ని నిబంధనలను పరిశీలించిన తర్వాతే ఈ తుది నిర్ణయం తీసుకున్నట్లు డీఎస్‌హెచ్ చక్రధర్ బాబు తెలిపారు. డీఎస్?హెచ్ పరిధిలోనే మరో 193 మంది గైర్హాజరీ వైద్యులపై కూడా నోటీసులు జారీ చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం కొంతమంది విధుల్లో చేరేందుకు ముందుకొస్తే ఇంక్రిమెంట్లలో కోత వంటి క్రమశిక్షణా చర్యలు విధిస్తున్నారు.



ఉపేక్షించేది లేదని అధికారులకు మంత్రి దేశాలు

గతేడాది మే నెలలోనే డీఎంఈ పరిధిలో 51 మంది వైద్యులను తొలగించింది. వైద్యులు ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరినప్పటికీ, సొంత ప్రైవేట్ ప్రాక్టీస్‌పై ఉన్నందున కేటాయించిన పోస్టింగ్‌లు నచ్చక, వ్యక్తిగత కారణాలరీత్యా విధులకు క్రమం తప్పకుండా దూరంగా ఉంటున్నట్లు అధికారులు గుర్తించారు. గైర్హాజరీ వైద్యుల వ్యవహారంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉదాసీనత ప్రదర్శించవద్దని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్?ఓడీలను ఆదేశించారు. గైర్హాజరీలో ఉన్నవారిని తొలగించే ప్రక్రియను గరిష్టంగా 3 నెలల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తొలగించిన పోస్టులను వెంటనే 'జీరో వేకెన్సీ పాలసీ' కింద భర్తీ చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలోని అన్ని హెచ్ఓడీ కార్యాలయాలను (డీఎస్‌హెచ్, డీఎంఈ, ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ, ఆయుష్, డ్రగ్ కంట్రోల్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మొదలైనవి) సమగ్రంగా పరిశీంచగా మొత్తం 493 మంది వైద్యులు, సిబ్బంది విధులకు దూరంగా ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రక్షాళన చర్య వైద్య వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

పరిశుభ్రంగా ఉండాలంటే

సామాజిక బాధ్యత రావాలి

-మొదటిపేజీ తరువాయి

మున్సిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయితీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాండ్లు, పరిశ్రమల్ని కూడా స్వచ్ఛతపై ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఇంకా పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను కూడా గుర్తిస్తున్నామని సీఎం అన్నారు.

పరిశుభ్రంగా ఉండాలంటే సామాజిక బాధ్యత రావాలి

అక్టోబరు 2వ తేదీన స్వచ్ఛతా ఉద్యమంలో అవార్డులు పొందిన వారికి సీఎం అభినందనలు తెలిపారు. అలానే దేశవ్యాప్తంగా 12 వేల మంది క్రీడాకారులు, రన్నర్లు స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సంఘీభావం తెలియచేయటం అభినందనీయమని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా పాఠశాల, ఆస్పత్రి, పార్కు లాంటివి పరిశుభ్రంగా ఉండాలంటే సామాజిక బాధ్యత రావాలని సూచించారు. స్వచ్ఛత అంటే కేవలం రోడ్లు మాత్రమే బాగుండటం కాకుండా వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం, ఆలోచన కూడా స్వచ్ఛంగా ఉండాలని చెప్పారు. వ్యర్థాలను ఎరువులుగా, బయోగ్యాస్?గా తయారు చేసి సర్కులర్ ఎకానమీ దిశగా రాష్ట్రాన్ని తీసుకెళ్తున్నామని సీఎం వెల్లడించారు.

కొత్తగా చెత్త పేరుకుపోకుండా ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్?మెంట్? కేంద్రాలు ఏర్పాటు చేశామని మ్యాజిక్ డ్రెయిన్లు, సోక్ పిట్స్, కంపోస్ట్ పిట్స్ లాంటివి వినూత్న విధానాలు ఏర్పాటు చేస్తున్నామని సీఎం అన్నారు. మన ఆరోగ్యం కోసం మనమే పరిసరాలను శుభ్రంగా ఉంచాలని విశ్వసించిన వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. గత ప్రభుత్వం శుభ్రతపై ఎప్పుడూ దృష్టి పెట్టలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి పాల్గొన్నారు.

"అవకాశం ఉంటే రూఫ్ టాప్ సోలార్ పెట్టుకోవాలి. రాష్ట్రంలో 53 శాతం వర్షపాతం లోటు ఉంది. పట్టణ ప్రాంతాల్లో ఇంటింటికి తాగునీరు అందిస్తున్నాం. వారసత్వానికి మనం అందించేది స్వచ్ఛాంధ్ర కార్యక్రమమే. నెలలో ఒకరోజు స్వచ్ఛతపై దృష్టి పెట్టాలి. శనివారం వస్తే నాకు గుర్తుకువచ్చేది స్వచ్ఛాంధ్ర కార్యక్రమమే. స్వచ్ఛతపై అందరికీ సామాజిక బాధ్యతగా ఉండాలి. స్వచ్ఛతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి."- చంద్రబాబు, సీఎం

అమరావతి సురక్షితమైనది

-మొదటిపేజీ తరువాయి



ఇంజనీర్ల సహాయంతో డిజైన్

రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలపై వర్షం పడితే మునిగిపోతుందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ మండిపడ్డారు. శుక్రవారం పొన్నూరులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నిర్మాణాలు పూర్తయితే ఎక్కడా కూడా చుక్క నీరు నిలవదు అన్నారు. ఇప్పటికే కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్‌ను అభివృద్ధి చేశామని వెల్లడించారు. రాజధాని నిర్మాణాలన్నీ నెదర్‌ల్యాండ్ దేశంలోని పేరున్న ఇంజనీర్ల సహాయంతో డిజైన్ చేయించామని అన్నారు.

"కెనాల్ పూర్తయ్యాక ఎక్కడా ఒక్క చుక్క నీరు కూడా నిలవదు. ఈ ఉద్దేశంతో మేము కొండవీటి వాగు, పాల వాగు, గ్రావిటీ కెనాల్ అనే మూడు కాలువలను అభివృద్ధి చేశాం. దీనికి సంబంధించిన ప్రణాళికను నెదర్?ల్యాండ్? నిపుణులు రూపొందించారు. ఆ దేశం సముద్ర మట్టం కంటే చాలా తక్కువ ఎత్తులో ఉంటుంది. వారికి నీటి కాలువ నిర్వహణలో అపారమైన నైపుణ్యం ఉంది. అక్కడి పట్టణాలన్నీ కాలువలతో నిండి ఉంటాయి. అందుకే డిజైన్ కోసం మేము వారి సేవలను వినియోగించుకున్నాం. ఈ ప్రణాళికను రూపొందించే ముందు వారు గత 200 ఏళ్ల వర్షపాతాన్ని అధ్యయనం చేశారు. వర్షం ఎంత భారీగా కురిసినా, నీరు ఈ కాలువల పరిధిలోనే ఉంటుంది. అవసరమైనప్పుడు నీటిని బయటకు పంపడానికి మేము పంపింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేశాం. తద్వారా భారీ వర్షాల వల్ల అమరావతి రాజధాని నగరానికి ఎటువంటి ముప్పు ఉండదు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. అయినప్పటికీ కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అమరావతి అత్యంత సురక్షితమైన నగరం"

200 సంవత్సరాల వర్షపు నమోదు ఆధారంగానే డిజైన్

నెదర్‌ల్యాండ్ దేశం సముద్రం కంటే దిగువ భాగంలో ఉంటుందని, అందుకే వారిచే డిజైన్ చేయించామని నారాయణ అన్నారు. గడిచిన 200 సంవత్సరాల్లో నమోదైన వర్షపాత ఆధారంగానే ఈ డిజైన్ చేయడం జరిగిందని వెల్లడించారు. ఎంత వర్షం పడినా ఆ నీరంతా ఆ వాగుల్లోకి చేరుతుందని, చుక్క కూడా బయటికి వచ్చే అవకాశం లేదన్నారు. అయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా 22,500 క్యూసెక్కుల నీటిని బయటకు పంపించేందుకు పంపింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం పనులు జరుగుతున్న నేపథ్యంలోనే వర్షపు నీరు నిలుస్తోందని, కట్టడాలు పూర్తయితే ఎక్కడా కూడా నీళ్లు నిలబడవని స్పష్టం చేశారు.

ఉపాధ్యాయుల కేడర్ ఖరారు

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. అలాగే, పాఠశాల విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే 27 రకాల టీచర్లను సైతం జిల్లా కేడర్‌గా నిర్ధారించింది. ఇందుకు సంబంధించి జీవోను జారీ చేసింది. తాజా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఉత్తర్వులతో రాష్ట్రంలో సుమారు లక్ష మంది వరకు ఉన్న ఎస్జీటీలు జిల్లా లోకల్ కేడర్ పరిధిలోకి వచ్చారు. అలాగే దాదాపు 70 వేల వరకు ఉన్న స్కూల్ అసిస్టెంట్ల కేడర్ కూడా జిల్లా స్థాయిలోనే ఖరారైంది.

ఏ పోస్టు ఏ కేడర్ కిందకంటే

ప్రభుత్వ పాఠశాలలు, ఎంపీపీ, జెడ్పీపీల్లో పనిచేసే గ్రేడ్-2 (గెజిటెడ్) ప్రధానోపాధ్యాయుల పోస్టులను మాత్రం ప్రభుత్వం 'జోనల్ కేడర్'గా నిర్ధారించింది. ఇక జిల్లా కేడర్ పరిధిలోకి వచ్చే పోస్టుల వివరాలను స్పష్టంగా పేర్కొంది. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న అన్ని సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు జిల్లా కేడర్ కిందికే వస్తారు. వీరితో పాటు ఈఎల్‌టీసీ ఆఫీసర్ ఇన్‌ఛార్జి, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు, హిందీ లాంగ్వేజ్ పండిట్‌లు, క్రాఫ్ట్, ఆర్ట్, డ్రాయింగ్, మ్యూజిక్, కుట్టు, వీవింగ్ టీచర్లు ఉన్నారు. అలాగే ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి, స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి తదితర మొత్తం 27 రకాల పోస్టులన్నీ జిల్లా కేడర్ పరిధిలోకే వస్తాయి.

95 శాతం స్థానికులకే

ఉద్యోగ నియామకాల విషయంలో ఈ ఉత్తర్వుల ద్వారా ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ఈ జిల్లా కేడర్ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేసేటప్పుడు, 95 శాతం పోస్టులకు ఆయా జిల్లాల స్థానిక అభ్యర్థులే అర్హులుగా ఉంటారు. జిల్లా కేడర్ పోస్టులన్నింటికీ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) అపాయింటింగ్ అథారిటీ (నియామక అధికారి)గా వ్యవహరిస్తారు. ఇక జోనల్ స్థాయి పోస్టులైన గ్రేడ్-2 హెచ్‌ఎంలకు పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు అపాయింటింగ్ అథారిటీగా వ్యవహరిస్తారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. విషయంలో ఈ ఉత్తర్వుల ద్వారా ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ఈ జిల్లా కేడర్ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేసేటప్పుడు, 95 శాతం పోస్టులకు ఆయా జిల్లాల స్థానిక అభ్యర్థులే అర్హులుగా ఉంటారు. జిల్లా కేడర్ పోస్టులన్నింటికీ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) అపాయింటింగ్ అథారిటీ (నియామక అధికారి)గా వ్యవహరిస్తారు. ఇక జోనల్ స్థాయి పోస్టులైన గ్రేడ్-2 హెచ్‌ఎంలకు పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు అపాయింటింగ్ అథారిటీగా వ్యవహరిస్తారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

కమల్ అమృత్ వాణి-274



నియమో జీవనస్యైవ మార్గదర్శక ఇష్యతే।
స్వేచ్ఛా నియమసంయుక్తా శోభతే న తు చాపలా ॥

తాత్పర్యం. స్వేచ్ఛకు సరైన దిశను చూపేది నియమం.నియమాలననుసరించినపుడే మన శక్తి సరైన మార్గంలో ఉపయోగించబడుతుంది.ఏ పని ఎప్పుడు చేయాలో తెలుసుకోవడం,మన హద్దులను మనమే గుర్తించడం అవసరం.

నియంత్రణ లేని స్వేచ్ఛ కొన్నిసార్లు గందరగోళాన్ని సృష్టిస్తుంది.బాధ్యతతో కూడిన స్వేచ్ఛ మాత్రం వ్యక్తిత్వానికి అందాన్ని, జీవితానికి క్రమాన్ని ఇస్తుంది.నియమబద్ధమైన జీవనం మన లక్ష్యాలను స్పష్టం చేస్తుంది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

ఈదురు గాలులు, వడగండ్ల వానకు నేలమట్టమైన అరటి తోటలు

-వందలాది ఎకరాల్లో పంట నష్టం.. రైతులకు తీవ్ర నష్టం
-ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి: ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వేంపల్లె అక్టోబరు 2 (కదిలించే వార్త):

ఈదురు గాలులు, వడగండ్ల వానతో కడప జిల్లాలో అరటి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వందలాది ఎకరాల్లో అరటి తోటలు నేలకొరిగాయి. చేతికొచ్చిన పంట ప్రకృతి ప్రకోపానికి దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేంపల్లి మండలంలోని తాళ్లపల్లి, కుప్పాలపల్లి, బక్కన్నగారిపల్లి, టీ.వెలంవారిపల్లి గ్రామాల్లో అరటి తోటలకు భారీ నష్టం వాటిల్లింది. మరో వారం రోజుల్లో పంటను విక్రయించేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఈదురు గాలులు, వడగండ్ల వాన బీభత్సం సృష్టించడంతో అరటి చెట్లు నేలకొరిగాయి. పంటకు వచ్చిన గెలలు దెబ్బతినడంతో రైతులు పెట్టుబడులు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.సాధారణంగా అరటి సాగుకు ఎకరాకు రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టుబడి అవుతుందని రైతులు తెలిపారు. పంట చేతికొచ్చే సమయంలో నష్టం జరగడంతో తమ కుటుంబాలపై ఆర్థిక భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వేంపల్లి మండల వైకాపా నాయకులతో కలిసి దెబ్బతిన్న అరటి తోటలను రైతులతో కలిసి పరిశీలించారు. రైతులను నేరుగా కలిసి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేలకొరిగిన అరటి తోటలు, దెబ్బతిన్న గెలలను పరిశీలించారు.అనంతరం ఎంపీ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యంతో తీవ్రంగా నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఎకరాకు కనీసం రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పంట నష్టాన్ని అధికారులు వెంటనే అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని, రైతులకు పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీను



త్వరితగతిన అందించాలని కోరారు.చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని, ఆలస్యం చేయకుండా పరిహారం అందించి తదుపరి సాగుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.

బీసీ రిజర్వేషన్లపై ప్రతిపక్షాల రాద్ధాంతం తగదు

-బీసీలకు న్యాయం జరగడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

వేంపల్లె అక్టోబరు 2 (కదిలించే వార్త):

బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం తగదని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లో రాజకీయ ప్రాతినిధ్యం కూడా సామాజిక న్యాయంలో కీలకమైన అంశమని పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా వాస్తవాలు, చట్టపరమైన అంశాల ఆధారంగా ఉండాలని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీసీల జనాభా సుమారు 50.42 శాతంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించిన సమకాలీన కుటుంబ సర్వే వివరాలను ఉటంకించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలులో ఉండేదని, 1995, 2001, 2006, 2013 ఎన్నికల్లో ఈ విధానం అమలైనట్లు ప్రభుత్వం పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. 2026లో ప్రభుత్వం గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం బీసీ రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.అయితే ఈ రిజర్వేషన్లను సవాలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అక్టోబరు 1న 34 శాతం బీసీ రిజర్వేషన్‌కు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కలిపి 50 శాతం పరిమితిని మించడంపై న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై అనుభవాధారిత సమాచారాన్ని సేకరించి, సుప్రీంకోర్టు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా రిజర్వేషన్లను పునఃపరిశీలించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ తీర్పును రాజకీయ ఆయుధంగా మార్చడం కంటే బీసీలకు చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా, కోర్టుల్లో నిలిచే విధంగా రిజర్వేషన్లు కల్పించే మార్గాలపై నిర్మాణాత్మక చర్చ జరగాలని గాలి హరిప్రసాద్ అన్నారు.బీసీలను కేవలం ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకుగా చూడకుండా, నిర్ణయాధికారంలో భాగస్వాములుగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల ప్రాతినిధ్యం తగ్గకూడదని, వారి హక్కులు బలహీనపడకూడదని పేర్కొన్నారు. సమగ్ర డేటా ఆధారంగా చట్టబద్ధమైన మార్గంలో బీసీలకు న్యాయం చేసేందుకు



కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు వేంపల్లి విద్యార్థి ఎంపిక

-జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ.. గుంటూరు తెనాలిలో జరిగే పోటీలకు ఎంపిక

వేంపల్లె అక్టోబరు 2 (కదిలించే వార్త):



వేంపల్లె పి.ఎం. శ్రీ తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వల్లెపు గణేష్ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. సెప్టెంబరు 28న నల్లపురెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-17 బాలుర విభాగం జిల్లా స్థాయి పోటీల్లో గణేష్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొనగా, గణేష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం వల్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ వల్లెపు బుజ్జి, ఫిజికల్ డైరెక్టర్ నిశాల్, ఉపాధ్యాయురాలు ప్రమీల కుమారి హర్షం వ్యక్తం చేశారు.గుంటూరు జిల్లా తెనాలిలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో ఈ నెల 29, 30, 31 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో గణేష్ పాల్గొననున్నాడు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులయ విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

వేంపల్లి గ్రామపంచాయతీలో గ్రామసభ

వేంపల్లె అక్టోబరు 2 (కదిలించే వార్త):



వేంపల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై గ్రామసభలో చర్చించినట్లు అధికారులు తెలిపారు.ఈ గ్రామసభకు పులివెందుల డీడీఓ, వేంపల్లి ఎన్ఓ, ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ, ఈఓ, ఏపీఓ (ఈజీఎస్), ఏపీఎం (వెలుగు), సీసీ (వెలుగు)తో పాటు స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) నాయకులు, సభ్యులు హాజరయ్యారు.గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించినట్లు సమాచారం.

గాంధీజీ ఆశయాలను విద్యార్థులు ఆచరించాలి

-సత్యం, అహింస, స్వచ్ఛతను అలవర్చుకోవాలి: ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ

వేంపల్లె అక్టోబరు 2 (కదిలించే వార్త):



వేంపల్లె వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి అందించిన సత్యం, అహింస, స్వచ్ఛత వంటి ఉన్నత విలువలను విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. గాంధీజీ ఆశయాలను నేటి యువతరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం విద్యార్థులు మహాత్మా గాంధీ జీవితం, స్వాతంత్ర్యోద్యమంలో ఆయన పోషించిన పాత్రపై ప్రసంగించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు కలిసి పరిసరాలను శుభ్రపరిచి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కుమార్‌రాజా, జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ షాజియా బేగం, సీనియర్ అధ్యాపకులు నాగేంద్ర, హరిత, డా. సతీష్, రాజారెడ్డి, పీడీ తేజేంద్ర, శ్రీను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మ చౌడమ్మ చల్లగా చూడమ్మా

-ప్రత్యేక అలంకారంలో చౌడేశ్వరి దేవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 2

అమ్మ చౌడేశ్వరి ప్రజలందరికి నీ చల్లని దీవెనతో సకల శుభాలు చేకూరి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించమ్మ అంటూ చౌడేశ్వరి అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం విశేష అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, శుక్రవారము కావున భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించు కున్నారు.ఆలయున ఉదయం 10.30 గంటలకు రాహు కేతు పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి వారు అక్టోబర్ 11 నుండి 20 వరకు జరుగు దశరా శరన్నవరాత్రుల ఉత్సవములలో ఎవరైననూ కుంకుమార్చనలు అభిషేకాలు ఇతర పూజలు చేపించుకోదలచినవారు ఆలయ అర్చకులు మఠం.ప్రవీణ్ స్వామి వారిని సంప్రదించాలని తెలిపారు.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో జై చౌడమ్మ తల్లి కాపాడమ్మ అని మార్మోగాయి.

జాతిపిత మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు

పులివెందుల, కదిలించే వార్త అక్టోబర్ 2:



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి, కళాశాల జాతీయ సేవా వథకం (ఎన్ఎస్ఎస్), రెడ్ రిబ్బన్ క్లబ్ (ఆర్ఆర్సీ)ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనిత, అధ్యాపకులు ఓబుల్ రెడ్డి, ప్రముఖ వ్యాఖ్యాత రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి, ఐసీటీసీ మరియు ఎస్టీఐ కౌన్సిలర్లు వెంకటసుబ్బయ్య, బాదల్‌వల్లి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు ముమ్మెల రాజు తదితరులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ అహింస, సత్యం, సేవా భావం వంటి గాంధీజీ ఆశయాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొల్పడంలో గాంధీజీ చూపిన మార్గం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థినులు గాంధీజీ జీవితం, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శివరాంరెడ్డి, సుగుణ, వినోద, ప్రవళిక, శ్రీనివాస్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ మరియు ఆర్ఆర్సీ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మహనీయులకు ఘన స్మరణతో గాంధీ జయంతి వేడుకలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 2






జాతిపిత మహాత్మా గాంధీజీ 157వ జయంతి మరియు భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి సందర్భంగా పులివెందులలోని శిల్పారామంలో శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శిల్పారామం పులివెందుల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్, ఫీల్డ్ సూపర్‌వైజర్ ఇస్మాయిల్ సాహెబ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీజీ, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చేసిన అమూల్యమైన త్యాగాలు, దేశానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను, అలాగే లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరత, క్రమశిక్షణ, దేశభక్తి మరియు సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం మరియు అభివృద్ధి కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలు, విలువలను ఆచరిస్తూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం పులివెందుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్, లో గాంధీ జయంతి వేడుకలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 2





మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్, పులివెందులలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా. ఆర్. నాగరాజు, బోధనా సిబ్బంది డా. నాగలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ), కాంట్రాక్ట్ అధ్యాపకులు డా. యశ్వంత్, డా. దామోదర్, డా. లక్ష్మీ కమల, ఆఫీస్ సూపరింటెండెంట్ రామచంద్ర రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ విష్ణు ఏ పి సి ఓ ఎస్ సిబ్బంది మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీజీకి ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన బోధించిన సత్యం, అహింస, పరిశుభ్రత, సరళత మరియు సమాజ సేవ వంటి విలువలను స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలు నేటి యువతను బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో మరియు సమాజం పట్ల సేవాభావంతో ముందుకు నడిపించేందుకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

పదవులు మారవచ్చు..పరిస్థితులు మారవచ్చు.- కార్యకర్తలతో మన అనుబంధం మారదు





-ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తా సమన్యయంతో ముందుకు సాగుదాం.
- ప్రజా సమస్యలను గుర్తించి నాయకత్వం దృష్టికి తీసుకురావాలి:
-ప్రతి ఒక్కరికీ నేను అండగా ఉంటాను. ఏ సమస్య వచ్చినా, ఏ అడ్డంకి ఎదురైనా నేరుగా నన్ను కలవండి
-కార్యకర్తలే పార్టీకి వెన్నెముక
-స్థానిక సంస్థల ఎన్నికలను క్రమశిక్షణతో, సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేద్దాం.
-జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 2

పదవులు మారవచ్చు.. పరిస్థితులు మారవచ్చు.- కార్యకర్తలతో మన అనుబంధం మారదు,స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఇది కేవలం ఎన్నికలు మాత్రమే కాదు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ, ప్రజలతో మమేకమై, మన పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన సమయం వచ్చిందని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి తన నివాసం వద్దకు వచ్చిన కార్యకర్తలు అభిమానులను ఆప్యాయంగా పలకరిస్తూ పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లి సింహాద్రి మండలంలో పలువురు నాయకులను పరామర్శిస్తూ, సమస్య తెలుసుకుంటూ స్థానిక ఎన్నికల విషయాలను వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతు మన ప్రియతమ నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంపై ఉన్న విశ్వాసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తూ సమన్వయంతో ముందుకు సాగుదాం అని,మీలో ప్రతి ఒక్కరికీ నేను అండగా ఉంటాను. ఏ సమస్య వచ్చినా, ఏ అడ్డంకి ఎదురైనా నేరుగా నన్ను కలవండి. మీ వెంట నేను, మన పార్టీ ఎప్పుడూ ఉంటాం. ధైర్యంగా ముందుకు సాగుదాం. ప్రతి గ్రామంలో, ప్రతి గడపలో ప్రజలను కలవాలి. జగనన్న ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి అందుబాటులో ఉండాలి,వార్డు స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు బలోపేతం చేయాలి, పార్టీ బలోపేతానికి వార్డు స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమన్వయంతో పనిచేయాలి. ప్రతి ప్రాంతంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

-ఐక్యతే మన బలం:

పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలి. వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా పార్టీ ప్రయోజనాలను ముందుపెట్టి సమిష్టిగా పనిచేయాలి.

-క్రమశిక్షణతో ముందుకు సాగాలి:

పార్టీ నిర్ణయాలకు కట్టుబడి, నాయకత్వం సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో పనిచేయాలి. స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ ఎన్నికల సన్నాహాలను వేగవంతం చేయాలి. యువత, మహిళలకు ప్రాధాన్యత యువ కార్యకర్తలు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో మరింత భాగస్వామ్యం చేస్తూ వారి సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేయాలి. ప్రతి వార్డులో సమన్వయంతో పనిచేద్దాం: పులివెందుల పట్టణంలోని ప్రతి వార్డులో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి. వార్డుల వారీగా పార్టీ శ్రేణులను కలుపుకుని, ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలి. ప్రజా సమస్యలను గుర్తించి నాయకత్వం దృష్టికి తీసుకురావాలి: ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలి. . కార్యకర్తలే పార్టీకి వెన్నెముక: పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి

కార్యకర్తను గౌరవిస్తూ, ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు సాగాలి. కార్యకర్తల మధ్య సమన్వయం పెంచి పార్టీని మరింత బలోపేతం చేయాలి. సమన్వయంతో ముందుకు.. ప్రజలతో మమేకంగా.. పార్టీ బలోపేతమే లక్ష్యంగా.. వైయస్ అవినాష్ రెడ్డి నాయకత్వం సమన్వయంతో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలి. పదవులు మారవచ్చు, పరిస్థితులు మారవచ్చు.. కానీ కార్యకర్తలతో మన అనుబంధం మారదు. కార్యకర్తకు అండగా నిలబడటం మన బాధ్యత. ప్రతి కార్యకర్త కష్టాన్ని, నిబద్ధతను పార్టీ ఎప్పటికీ గుర్తిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతి కార్యకర్త సమిష్టి బాధ్యతగా తీసుకుని క్రమశిక్షణతో, సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేద్దాం. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పాత ఓటర్ల జాబితానే కొనసాగించాలి.

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు.

నాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 2

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) పేరుతో కోట్లాది మంది ఓటర్లను ఓటు హక్కుకు దూరం చేసే చర్యలు ప్రజాస్వామ్యానికే తీవ్ర విఘాతం కలిగిస్తాయని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు. రామాంజులు విమర్శించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ తక్షణమే రద్దు చేసి పాత ఓటర్ల జాబితానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని సైదియ థియేటర్ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ. రామాంజులు సిపిఎం జిల్లా నాయకులు యం. సుధీర్ కుమార్,డీసీ వెంకటయ్య, సహారా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర నాయకులు ఖాప్తాబ్ బీసీ సంఘం జిల్లా కన్వీనర్ రేపన రామచంద్ర, సిపిఎం శాఖ కార్యదర్శి జి.మాధవయ్య మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు బదులుగా రహస్య విధానాలు అనుమతించలేమని అన్నారు. 'ఒక్క వ్యక్తి, ఒక్క ఓటు, ఒక్క విలువ' అనే ప్రజాస్వామ్య ప్రాథమిక సూత్రం దెబ్బతినకూడదని స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఎన్నికల వ్యవస్థను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆయనే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

-'నోట్ల రద్దు' తర్వాత 'ఓట్ల రద్దా ?

మోదీ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలపై కుట్రపూరితంగా దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. వదేళ్ల క్రితం నోట్ల రద్దుతో ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని, ఇప్పుడు 'ఓట్ల రద్దు'తో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ తో కేంద్ర ప్రభుత్వ చర్యలు ఎదుర్కొనేందుకు రాజకీయ పార్టీలతో పాటు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న పౌరసమాజ, మానవ హక్కుల కార్యకర్తలు, మేధావులు ముందుకు రావాలని కోరారు. ఓటు హక్కు పరిరక్షణకు ప్రజా ఉద్యమం అవసరమని



అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం కార్యకర్తలు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ ఎన్ ఈ ఆర్ పిలుపుతో తరలివచ్చిన రక్త దాతలు







కదిలించే వార్త:- రణస్థలం అక్టోబర్-2,

రక్తదానంలో రికార్డ్ సృష్టించిన ఎన్ ఈ ఆర్ అభిమానులు స్వచ్ఛందంగా తరలి వచ్చిన యువత .నడుకుదిటి తేజాబాబు ఆధ్వర్యంలో 916 యూనిట్ల రక్త సేకరణ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ నడుకుదిటి తేజబాబు ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం ఘనవిజయం సాధించింది. ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) గారి పిలుపుకు స్పందించి, నియోజకవర్గం నలుమూలల నుంచి సుమారు 916 మంది స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ మెగా రక్తదాన కార్యక్రమంలో మూడు జిల్లాల నుంచి 10 బ్లడ్ బ్యాంక్ సంస్థలు పాల్గొని రక్త సేకరణలో సహకరించాయి. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమ ప్రాంగణం అంతా సేవా స్ఫూర్తితో సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు హాజరై రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల టీడీపీ ఇంచార్జ్ లంక శ్యామలరావు, జనసేన ఇంచార్జ్ డాక్టర్ విశ్వక్షేన్ తదితర కూటమి నేతలు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్ ఈ ఆర్ చేస్తున్న సేవా కార్యక్రమాల గూర్చి మాట్లాడుతూ అభినందించారు.

ఎస్.వి. విద్యా మందిర్ హైస్కూల్‌లో ఘనంగా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు.

నాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 2:

నాయచోటి కొత్తపేటలోని ఎస్.వి. విద్యా మందిర్ హైస్కూల్‌లో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి, ప్రాష్ట్ర.ణ. మరియు సెక్రటరీ డా. ఎన్. నాగేంద్ర విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, సత్యం, అహింస, నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం గాంధీజీ చూపిన గొప్ప జీవన విలువలని తెలిపారు. విద్యార్థులు ఈ విలువలను కేవలం తెలుసుకోవడమే కాకుండా తమ రోజువారీ జీవితంలో ఆచరించాలని సూచించారు. లాల్ బహదూర్ శాస్త్రి గారి జీవితం నిరాడంబరత, నిజాయితీ, కష్టపడి పనిచేయడం, దేశభక్తి, బాధ్యతాయుతమైన జీవన విధానానికి ఆదర్శమని పేర్కొన్నారు. సెక్రటరీ డా. ఎన్. నాగేంద్ర మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, దేశభక్తి పెంపొందించుకోవాలని సూచించారు. గాంధీజీ, శాస్త్రి గారి ఆదర్శాలను జీవితంలో అనుసరించాలని అన్నారు. అనంతరం డైరెక్టర్, సెక్రటరీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సత్యం, అహింస, నిజాయితీ, క్రమశిక్షణ, పరిశుభ్రత, ఐక్యత, దేశభక్తి, సేవాభావాన్ని పాటిస్తామని సంయుక్తంగా ప్రతిజ్ఞ చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించడం, పాఠశాల మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రకృతి మరియు ప్రజా ఆస్తిని పరిరక్షించడం, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీజీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి గారి ఆశయాలను స్మరించుకున్నారు. "సత్యం మా మార్గం -- సేవ మా లక్ష్యం -- దేశభక్తి మా స్ఫూర్తి" అనే సందేశంతో కార్యక్రమం కొనసాగగా, చివరగా జాతీయ గీతం 'జనగణమన' ఆలాపనతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.





లక్షల కోట్ల పెట్టుబడులతో రాయలసీమ అభివృద్ధికి బాటలు







-బిందు, తుంపర్ల సేద్యంతో రైతులకు అండగా చంద్రబాబు ప్రభుత్వం

-రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి

కదిలించే వార్త, అక్టోబర్ 02:

గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి పాలనలో ఎంతో తేడా ఉందని, గత పాలకులు రాయలసీమ రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చడంతో పాటు వ్యవసాయ, ఉద్యాన రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన చేయడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడనుందని పేర్కొన్నారు. గతంలో కుప్పం నియోజకవర్గంలో ఇజ్రాయెల్ సాంకేతికతను ప్రవేశపెట్టి బిందు, తుంపర్ల సేద్య పరికరాలను రైతులకు రాయితీపై అందించడం ద్వారా ఆధునిక వ్యవసాయ విధానాలను ప్రోత్సహించారని తెలిపారు. ఈ విధానాల ద్వారా తక్కువ నీటితో అధిక ఉత్పాదకత సాధించడంతో పాటు ఉద్యాన పంటల అభివృద్ధికి తోడ్పాటు అందిందన్నారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి సాగునీటి సదుపాయాలను మెరుగుపరిచే దిశగా హంద్రీ--నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను కుప్పం వరకు తీసుకురావడంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని తెలిపారు. అలాగే అమృత్ పథకం కింద చెరువులను నింపి పట్టణ ప్రాంతాలకు కూడా నీటి వసతి కల్పించే చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, మౌలిక వసతుల ప్రాజెక్టుల వల్ల రైతులు, యువత, చిన్నతరహా వ్యాపారాలు నిర్వహించే వారికి మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలు చేస్తున్న వివిధ ప్రాజెక్టులు రానున్న సంవత్సరాల్లో ప్రాంతీయ అభివృద్ధికి మరింత దోహదపడతాయని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సాగునీరు, వ్యవసాయం, మౌలిక వసతులు, ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి నీటి వనరులు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు రైతులకు వ్యవసాయ రంగంలో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజల ఆత్మగౌరవం, రైతుల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. చిత్తూరు ఎంపి దగ్గుమల్ల ప్రసాద్ రావు, ఎం ఎల్ సి లు కంచర్ల శ్రీకాంత్, రాంభూపాల్ రెడ్డి, పీలేరు, పలమనేరు ఎం ఎల్ ఏ లు నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి, ఎన్. అమరనాథ రెడ్డి లతో పాటు పలువురు నాయకులు ప్రసంగించారు. వీరితో పాటు జల వనరుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్ పి ధీరజ్ కునుబిల్లి, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి, తిరుపతి, చిత్తూరు, చంద్రగిరి ఆరణి శ్రీనివాసులు, గురజాల జగన్మోహన్, పులివర్తి నాని, తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లె, డి.అగ్రహారంలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ





ఎమ్మెల్యే పుట్టా చొరవతో రూ.10 లక్షలు మంజూరు

పనులను ప్రారంభించిన జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి

ప్రహ్మంగారిమఠం కదిలించే వార్త అక్టోబరు 2

పుందల వరిధిలోని గొల్లపల్లె (కొత్తపల్లె), డి.అగ్రహారం హరిజన వాడల్లో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమానికి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జునరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పూజా కార్యక్రమాలు నిర్వహించి నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కానాల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన గ్రామీణ మౌలిక వసతులను క్రమంగా పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో రోడ్లు లేక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధతో ఈ సీసీ రోడ్లను మంజూరు చేయించారని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ దశలవారీగా సీసీ రోడ్లు, మురుగునీటి పారుదల (డ్రైనేజీ) పనులను పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సాంబశివారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ మురళీధర్ రెడ్డి, ఏపీవో హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డితో పాటు నాయకులు పుటాల శివ యాదవ్, రామాంజనేయులు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలి

-పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి గుర్తింపు

-గుర్తింపు కార్డుల ద్వారా పార్టీ నాయకులకు మరింత బాధ్యత పెంపు

-ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా గుర్తింపు కార్డులు పంపిణీ



వేముల కదిలించే వార్త అక్టోబరు 2:

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ జిల్లా పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా పులివెందుల వైఎస్ఆర్ ఆడిటోరియంలో శుక్రవారం మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి, మాజీ జడ్పీటీసీ కోకటం వెంకట బయవురెడ్డి, పీసీబీ మాజీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి, మండల వరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుర్తింపు కార్డు తోపాటు భీమా సౌకర్యాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు, నాయకుడికి గుర్తింపు కల్పించాలనే ఉద్దేశంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గుర్తింపు కార్డుల ద్వారా పార్టీ నాయకులకు మరింత బాధ్యత పెరుగుతుందని, ప్రజలలో మరింతగా మమేకమై పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గురువులు లేక- బోధన సాగక తీవ్ర ఇబ్బందులు

పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 2



కడప జిల్లాలోని డా. బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులు గురువులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత 5 రోజులుగా పార్టు టైం టీచర్స్ లెక్చరర్లు సమ్మె కోసం విజయవాడలో నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లడంతో పాఠశాలలు ,కళాశాలలో బోధన కుంటువడింది. కడప జిల్లాలో దాదాపు 13 స్కూల్స్ లో సుమారు 10000 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.అందరూ కూడా పేద దళిత విద్యార్థులు. ఇక్కడ 5 నుంచి ఇంటర్ వరకు దాదాపు 9000 నుండి 10000 మంది విద్యనభ్యసిస్తున్నారు. దీంతో విద్యాభ్యాసం గురించి వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థులకు 5 వ తేదీ నుండి ఫీూా -2 పరీక్షలు ఉన్నందున తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు.కావున విద్య శ్రేయస్సు కొరకు తల్లితండ్రుల తరువున ప్రభుత్వం స్పందించాలని కోరుచున్నామని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థుల తల్లిదండ్రులు పార్ట్ టైం టీచర్స్ వేదన విన్నపం తెలిపారు.

వైకాపా నేతలకు ఎంపీ అవినాష్ రెడ్డి పరామర్శ

-రామాలయంలో ఎంపీ ప్రత్యేక పూజలు





సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 2

సింహాద్రిపురం మండలం వైకాపా నేత అరవింద్ ను జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సింహాద్రిపురం పర్యటనలో ముందుగా రామాలయం చేరుకుని ప్రత్యేక పూజల నిర్వహణ అనంతరం ఇటీవల కాలంలో అనారోగ్య కారణంగా శస్త్ర చికిత్స చేసుకుని తన స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటున్నటువంటి అరవింద్ మరియు అదే విధంగా ఇటీవల కాలంలో కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ చికిత్స చేసుకున్న అంగడి రాజ తదితరులను ఇతర నేతలతో కలిసి అవినాష్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, సింహాద్రిపురం మండల వైకాపా వైసీపీ నాయకులు శ్రేయోభిలాషులు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల హబ్ శంకుస్థాపనకి బయలుదేరిన సింహాద్రిపురం నేతలు

-సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 2



మదనవల్లిలో శుక్రవారం జరిగినటువంటి ఉద్యాన పంటల శంకుస్థాపనకు సింహాద్రిపురం మండలం కూటమి నేతలు మరియు ప్రజలు తరలి వెళ్లారు. రాయలసీమ రైతుల కల ఉద్యాన పంటల హబ్ శంకుస్థాపన శుక్రవారం మదనవల్లి నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, కేంద్ర ఆర్థిక శాఖ నిర్మల సీతారామన్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాలు వైభవంగా జరగగా సింహాద్రిపురం మండలం గ్రామాల ప్రజలందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి సంఘీభావం తెలియజేసి రాయలసీమ రైతుల ఆకాంక్షలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వానికి అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ రెడ్డి, సింహాద్రిపురం సింగల్ విండో చైర్మన్ పీజీ గోపాల్ రెడ్డి, నీటి సంఘాల అధ్యక్షులు వెన్నపూస సుదర్శన్ రెడ్డి, కూటమి నాయకులు, అధికారులు, ఆశా వర్కర్లు, రైతులు ఉపాధి కూలీలు మహిళా రైతులు పాల్గొన్నారు.

పార్ట్ టైమ్ టీచర్లను కాంట్రాక్ట్ టీచర్లుగా మార్చాలి



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 2

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం ఉపాధ్యాయులు, లెక్చరర్లను కాంట్రాక్ట్ సిబ్బందిగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ ధర్నాచౌక్ లో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం ఐదవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో కడప జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడుతూ తాము రెండు నుంచి 20 ఏళ్లుగా గురుకులాల్లో పార్ట్ టైం ఉపాధ్యా యులు, లెక్చరర్లుగా సేవలందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు బోధనతో పాటు పరీక్షల నిర్వహణ, విద్యార్థుల మార్గదర్శకత్వం, క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాలు, విద్యా ఫలితాల మెరుగుదల కోసం అదనవు బాధ్యతలు నిర్వహిస్తున్నామని పేర్కొ న్నారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్నప్పటికీ వేతనాలు సకాలంలో అందకపోవడం, వేతన బకాయిలు పేరుకుపోవడం, ఉద్యోగ భద్రత లేకపోవడం, సర్వీసు విషయంలో అనిశ్చితి వంటి సమస్యలను ఎదుర్కొంటున్నామని,ఆవేదన వ్యక్తం చేశారు. పార్ట్ టైం హోదాలో పనిచేస్తున్నప్పటికీ రెగ్యులర్, కాంట్రాక్ట్ సిబ్బందితో సమానంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. తమ విద్యార్హతలు, అనుభవం, సేవా కాలం, నిర్వహిస్తున్న విధులను పరిగణనలోకి తీసుకుని పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు, లెక్చరర్లను కాంట్రాక్ట్ టీచర్లు, కాంట్రాక్ట్ లెక్చరర్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐటీ మంత్రి లోకేష్ యువగళం యాత్రలో మాకు హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీ అమలులోకి రాకపోవడం అలాగే సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మమ్మల్ని మా సమస్యలను పట్టించుకోకుండా ఉన్నారు. కావున మా సమస్యలు త్వరిత గతిన పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్ అంధకారంలో పడకుండా చూస్తారని కోరుచున్నాము..

గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

-బిజెపి యువ మోర్చా సీనియర్ నాయకులు చాగలమర్రి ఓబులేష్

కడప అక్టోబర్ 2 కదిలించే వార్త

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కడప నగరంలోని రెండవ గాంధీ బొమ్మ సర్కిల్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి భారతీయ జనతా యువమోర్చా సీనియర్ నాయకులు చాగలమర్రి ఓబులేష్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, ఆయన చూపిన అహింసా మార్గాన్ని నాయకులు స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ నాగిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిన్నపరెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు బాలకృష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు మహేంద్ర, యువమోర్చా నాయకులు వినయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గం బాపూజీ బాట

-మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 2



అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలు భావితరాలకు గాంధీజీ చూపిన బాటలని పులివెందుల వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహాత్మ గాంధీ 157 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని పులివెందులలో పులివెందుల వాసవి క్లబ్ మరియు ఆవోవ సభ్యుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను వైభవంగా కొనసాగగా పులివెందుల వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై మహాత్మా గాంధీజీ దేశానికి సత్యం అహింస శాంతి నైతిక విలువలతో తమ గమ్యాలను చేరుకోవచ్చునని, స్వతంత్ర పోరాటంలో గాంధీజీ పోరాట స్ఫూర్తి ప్రపంచానికి ఆదర్శమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు శెట్టి, వాసవి క్లబ్ సభ్యులు దినేష్ కుమార్, మురళి, సాయిబాబా, వినోద్, సతీష్, దక్షిణామూర్తి మరియు ఇతర ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి చైతన్య విద్యార్థి బద్రీనాథ్ సాఫ్ట్ బాల్‌లిడ బేస్ బాల్‌లి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 2



శుక్రవారం జరిగిన బ్రహ్మంగారిమఠం తెలుగు గంగ మైదానంలో జరిగిన అండర్ 19 బా+ఖీ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ ఉ బేస్ బాల్ ఎంపికలలో పులివెందుల శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల లో సెకండ్ ఇయర్ చదువుతున్న వి బద్రీనాథ్ ఎంపికయ్యాడు వెస్ట్ గోదావరి ఈనెల 10 నుంచి జరగబోయే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటాడు ఉ గుంటూరు జిల్లాలో అక్టోబర్ నెల చివరి వారంలో జరగబోయే రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొంటాడు క్రీడాకారుని కళాశాల యాజమాన్యం ప్రిన్సివల్ ఉ ఉపాధ్యాయులు వర్షం వ్యక్తం చేశారు.

నవధాన్యాలు వేద్దాం భూసారాన్ని పెంచుదాం

-ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి





లింగాల కదిలించే వార్త అక్టోబర్ 2

ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్ సూచనల మేరకు శుక్రవారం లింగాల మండలం దొండ్ల వాగు గ్రామం లోని చీని రైతు మాజీ సర్పంచ్ వాసుదేవ రెడ్డి పొలం లో ప్రధాన పంట చీని మధ్యలో నవధాన్యాలు విత్తనాలు ఒక ఎకరా విత్తడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నవధాన్యాలు వేసుకోవడం వలన ఆర్గానిక్ కార్బనము వస్తుంది అదేవిధంగా నవధాన్యాల మొక్కల వేర్ల నుండి భూమికి కావలసిన పోషకాలు అందుతాయి నీటిని భూమిలో పట్టి ఉంచే గుణాన్ని కలిగించుతాది అదే విధంగా ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు అందిస్తాయి పీఎండీయస్(నవధాన్యలు) సాగు చాలా మంచిది ప్రతి రైతు కూడా కాలి భూముల్లో వేసుకొని వాటిని చెట్లు మోదుల్లో అచ్చదన గా పశువు లకు మెత గా వాడు కోవచ్చు అన్నారు ప్రకృతి వ్యవసాయ ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ జయ నాయక్ మాట్లాడుతూ నవదన్యాలు కాలిగా ఉన్న పొలాల్లో వేసుకోవడం వలన ఆ మొక్కలు వేర్లు నుండి భూమి సారవంత మైన మట్టిని కొట్టుకొని పోకుండా కాపాడుతుంది భూమి గుల్లబారి నీటిని పట్టి ఉంచుకొనే గుణాన్ని కలుగు తుంది ప్రధాన వంటకు కావలసిన పోషకాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , ఐసీర్పీ. గంగాభవాని,యశోద,రైతులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి వేడుకలు






రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 2 :

ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శుక్రవారం ఎన్‌సీసీ కోఆర్డినేటర్ బి. కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు యు. ప్రసాద్, ఎ. ఖాజా ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. శ్రీనివాసరావు సూచనల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎ. శ్రీనివాసరావు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు గాంధీజీ ఆశయాలు, అహింస, సత్యం, స్వచ్ఛత, దేశభక్తి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కళాశాల నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

రాయచోటి కదిలించే వార్తఅక్టోబర్ 2




గాంధీ జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రాయచోటి బస్టాండ్ రోడ్డు నందు మహాత్మా గాంధీ విగ్రహం నికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ రాజు, రెడ్డి రూపేష్, పి. సురేష్ కుమార్, జి. మనోజ్ కుమార్, విశ్వ జవహర్, అప్రమేయ, నరసింహ ,ప్రకాష్ ,నరేంద్ర ,సుధా, షౌకత్, తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు హయాంలోనే రాయలసీమకు నీటి ప్రాజెక్టులు

-మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 2



హంద్రీ--నీవా ద్వారా తాగునీరు, సాగునీరు అందించే కార్యక్రమాన్ని పరిశీలించేందుకు అప్పట్లో చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మూడు సంవత్సరాల్లో ఇదే గడ్డపై చంద్రబాబు నాయుడు మరో ప్రాజెక్టును ప్రారంభించడం సంతోషకరమైన విషయమన్నారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో నీటి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కృష్ణా నది నుంచి రాయచోటికి నీరు తీసుకురావడం, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నీటిని అందించడం చంద్రబాబు నాయుడు ఘనతేనని మంత్రి పేర్కొన్నారు.

పులివెందుల వడ్డెర సంఘం అధ్యక్షుని ఎన్నికను విజయవంతం చేయండి

-పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 2

పులివెందుల వడ్డెర సంఘం నూతన అధ్యక్షుని ఎన్నిక నిర్వహించనున్నట్టు పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అక్టోబర్ 4వ తేదీ ఆదివారం వడ్డెర సంక్షేమ సంఘ కార్యాలయం జయమ్మ కాంప్లెక్స్ నందు సంఘ సభ్యులు హాజరై వడ్డెర సంఘ అభివృద్ధి, సంక్షేమం మరియు భవిష్యత్ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని అధ్యక్షులు ఎన్నికను ప్రజాస్వామ్య వద్ధతిలో నిర్వహించనున్నట్లు సంఘంలోని అర్హత కలిగిన సభ్యులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

-రైతులకు అవగాహన కల్పించాలి: అదనపు ప్రాజెక్టు మేనేజర్ వసంతకుమారి

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 2

,ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ వసంతకుమారి సూచించారు. సుండుపల్లె మండలం ఎడిగపల్లె రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాల బాధ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ సమాఖ్యల పరిధిలోని రైతుల సంఖ్య, సాగు భూమి విస్తీర్ణం, వండించే పంటలు, అవసరమైన వ్యవసాయ ఉత్పాదకాలపై సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన కషాయాలు, ద్రావణాలు, పీఎండీఎస్ కిట్లు, పెరటి తోటల కిట్లను వనరుల కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ శివప్రసాద్, వెంకటయ్య, రామాంజనేయులు, రాజునాయక్, ఎఫ్ఎంటీ ఆంజనేయులు, ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాల బాధ్యులు పాల్గొన్నారు



శ్రీనివాస ఈఎం హైస్కూల్‌లో గాంధీ జయంతి వేడుకలు

-శాంతి, సత్యం, అహింసతో స్వరాజ్య సాధన.. కరస్పాండెంట్ పి.కేశవులు

వేంపల్లె అక్టోబరు 2 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని శ్రీనివాస ఈఎం హైస్కూల్‌లో 157వ గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.కేశవులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ శాంతి, సత్యం, అహింస అనే మూడు ఆయుధాలను ఆశ్రయించి, హింసకు తావులేకుండా దేశానికి స్వరాజ్యాన్ని సాధించి పెట్టారని కొనియాడారు.గాంధీజీ కలలుగన్న స్వరాజ్య సాధన దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. పుస్తక పఠనానికి, సమయపాలనకు గాంధీజీ ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని, ఆయన జీవిత విధానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పి.లక్ష్మీకాంతమ్మతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

జాతిపిత మహాత్ముడు విశ్వ మానవుడు

-లాల్‌బహదూర్ శాస్త్రి నిరాడంబర నేత.. కామరాజ్ నాడార్ 'కింగ్ మేకర్'

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె అక్టోబరు 2 (కదిలించే వార్త):

అక్టోబరు 2వ తేదీకి మూడు విధాలుగా ప్రత్యేక ప్రాధాన్యం ఉందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లిలో గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి, కామరాజ్ నాడార్ వర్ధంతి సందర్భంగా ఆయన నివాళులర్పించారు.మహాత్మాగాంధీ 157వ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ చరిత్రలోనే గాంధీజీ విలక్షణమైన నాయకుడని, ఆయన విశ్వ మానవుడని కొనియాడారు. సత్యం, అహింస, సత్యాగ్రహం వంటి ఆయన సిద్ధాంతాలు సార్వజనీనం, సార్వకాలీనం అని పేర్కొన్నారు. అహింసను గాంధీజీ ప్రధాన ఆయుధంగా మలుచుకుని స్వాతంత్ర్య పోరాటానికి కొత్త మార్గాన్ని చూపారని అన్నారు.సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయడం, గ్రామ స్వరాజ్యాన్ని సాధించడం ద్వారా మహాత్మాగాంధీకి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తులసిరెడ్డి పేర్కొన్నారు. అక్టోబరు 2ను దేశవ్యాప్తంగా గాంధీ జయంతిగా పాటిస్తున్న విషయం తెలిసిందే మాజీ ప్రధాని, భారతరత్న లాల్‌బహదూర్ శాస్త్రి 122వ జయంతి సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ శాస్త్రి నిరాడంబరత, నీతి, నిజాయితీ, నిర్భీతికి ప్రతీక అని అన్నారు. 1965 భారత్--పాకిస్థాన్ యుద్ధ సమయంలో దేశానికి నాయకత్వం వహించిన శాస్త్రి ఇచ్చిన 'జై జవాన్--జై కిసాన్' నినాదం నేటికీ దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తోందన్నారు.ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, భారతరత్న కామరాజ్ నాడార్ 51వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను తులసిరెడ్డి స్మరించుకున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్లపాటు సేవలందించిన కామరాజ్ నిరాడంబరత, నిజాయితీకి మారుపేరుగా నిలిచారని అన్నారు. భారత రాజకీయాల్లో 'కింగ్ మేకర్'గా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. కామరాజ్ 1975 అక్టోబరు 2న కన్నుమూశారు.ఈ ముగ్గురు మహనీయుల జీవన విధానం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తతో పాటు ప్రతి భారతీయుడికి ఆదర్శం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకమని తులసిరెడ్డి అన్నారు.బీసీలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచిందని తులసిరెడ్డి అన్నారు. 1970లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేశామని పేర్కొన్నారు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసిందన్నారు. 2008లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలను అమలు చేశామని తెలిపారు.అలాగే బీసీ కమిషన్, బీసీ కార్పొరేషన్, బీసీ డైరెక్టరేట్‌తో పాటు వివిధ బీసీ వర్గాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, దోబీఘాట్లు, బీసీ స్టడీ సెంటర్ల ఏర్పాటులోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయని చెప్పారు.బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టాయని, అయితే ఇతర పార్టీలు తమను తామ బీసీలకు ఛాంపియన్లుగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని తులసిరెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్‌రెడ్డి, వేముల మండల శాఖ అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, బ్యాంక్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

-సత్యం, అహింస, శాంతితో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహాత్ముడు

వేంపల్లె అక్టోబరు 2 (కదిలించే వార్త):

జాతిపిత మహాత్మాగాంధీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వేంపల్లె ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) అధ్యక్షులు బైరిశెట్టి వెంకట సునీల్‌కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి పిలుపునిచ్చారు.మహాత్మాగాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం వేంపల్లెలోని దివ్యారామంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆచరించి ప్రపంచానికి గాంధీజీ ఆదర్శంగా నిలిచారని వారు పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా హింసకు తావులేకుండా శాంతియుత పోరాటం ద్వారా స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపారని తెలిపారు.అనంతరం వేంపల్లికి చెందిన కవి డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ విద్యార్థులకు గాంధీజీ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కళ్లకు గంతలు కట్టుకుని గాంధీజీ చిత్రాన్ని గీయించే చిత్రలేఖన పోటీలతో పాటు పలు ఆటల పోటీలు నిర్వహించారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు దాతల సహకారంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులు అందించి అభినందించారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అవోపా కార్యవర్గ సభ్యులకు కవి డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ నిర్వాహకులు కవి వరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అవోపా, అవోపా మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అకాల వర్షాలు, ఈదురుగాలులతో నష్టపోయిన ఉద్యాన రైతులను ఆదుకోవాలి

-ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలి.. వంటల బీమా వెంటనే అందించాలి

-రైతులను ఆదుకోకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం: ఏపీ రైతు సంఘం హెచ్చరిక

వేంపల్లె అక్టోబరు 2 (కదిలించే వార్త):

అకాల వర్షాలు, ఈదురుగాలులకు అరటి, నిమ్మ, చీని తోటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం కడప జిల్లా సమితి డిమాండ్ చేసింది. నష్టాలను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి ఎకరాకు కనీసం రూ.లక్ష చొప్పున పంట నష్టపరిహారం అందించాలని కోరింది. ప్రభుత్వం స్పందించకపోతే నష్టపోయిన రైతులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించింది.సీపీఐ పులివెందుల ఏరియా సమితి ఆధ్వర్యంలో వేంపల్లి మండలంలోని టి.వెలమవారిపల్లె, కుప్పాలపల్లె, నందిపల్లె, తాళ్లపల్లె, బక్కన్నగారిపల్లె తదితర గ్రామాల్లో బుధవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం, వీచిన ఈదురుగాలులతో నేలకొరిగిన అరటి, నిమ్మ, చీని తోటలను రైతు సంఘం నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వేలాది ఎకరాల్లో రైతులు భారీగా పెట్టుబడులు పెట్టి అరటి సాగు చేస్తున్నారని తెలిపారు. ఏడాది పాటు శ్రమించి పంట చేతికొచ్చే సమయంలో ఈదురుగాలులు, వర్షాలతో అరటి చెట్లు నేలకొరగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఒక్క ఎకరాకు రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు ఇప్పుడు పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అరటి సాగులో మొక్కల కొనుగోలు నుంచి ఎరువులు, పురుగుమందులు, మల్చింగ్ తదితర వాటిపై భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. భూగర్భజలాలు అడుగంటిపోయిన పరిస్థితుల్లో రాత్రింబవళ్లు శ్రమించి తోటలను కాపాడుకుంటే, పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యం రైతుల ఆశలను దెబ్బతీసిందని పేర్కొన్నారు.ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సుబ్బారెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన హార్టికల్చర్ హబ్ విధానానికి అనుగుణంగా ఉద్యాన రైతులకు మార్కెట్ భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. అరటిని టన్నుకు రూ.22 వేల చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. అరటిలో సిగటోకా, మాగుడు తదితర తెగుళ్ల నివారణకు ఉద్యానశాఖ అధికారులు సాంకేతిక సహకారం అందించాలని అన్నారు.పంట రుణాలు తీసుకున్న రైతులకు పంటల బీమా ప్రీమియం చెల్లించినప్పటికీ ఈ-క్రాప్ నమోదులో పంట వివరాల లోపాల కారణంగా కొందరు రైతులు నష్టపోతున్నారని తెలిపారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న పంట రుణాల ఆధారంగా పంటల బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రతి రైతు సేవా కేంద్రంలో కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించాలని, ఉద్యాన రైతులకు 90 శాతం సబ్సిడీతో నాణ్యమైన



విత్తనాలు, మల్చింగ్ పేపర్ అందించాలని కోరారు. ప్రభుత్వ నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలు సరఫరా చేసి ఉద్యాన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కుప్పాలపల్లి ప్రాంతానికి చెందిన బంక సోమశేఖర్‌రెడ్డి 5 ఎకరాలు, బంక లక్ష్మీదేవి 5 ఎకరాలు, బంక రామ్మోహన్‌రెడ్డి 4 ఎకరాలు, చిట్టిబోయిన శివయ్య 5 ఎకరాలు, చిట్టిబోయిన నాగలక్ష్మి 2 ఎకరాలు, చాపాటి రామచంద్రారెడ్డి 4 ఎకరాల్లో అరటి సాగు చేస్తూ నష్టపోయినట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు.కార్యక్రమంలో సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చిన్నపరెడ్డి, మహానందరెడ్డి, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మం, సీపీఐ వేముల మండల కార్యదర్శి చాంద్‌బాషా, నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తకు గుర్తింపు..కుటుంబానికి భరోసా..

-వేముల మండలంలో వైఎస్సార్‌సీపీ ఐడీ కార్డుల పంపిణీ

-ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షల ఆర్థిక సాయం

వేముల కదిలించే వార్త అక్టోబర్ 02:-

వేముల మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం వేల్పుల గ్రామంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి, మండల పార్టీ పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగేళ్ల సాంబశివరెడ్డి,లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము) మాట్లాడుతూ...వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి సూచనలతో పార్టీ కార్యకర్తలకు ఐడీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పార్టీ నిర్మాణంలో గ్రామస్థాయి కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి కార్యకర్తకు పార్టీ పరంగా ప్రత్యేక గుర్తింపు కల్పించడంతో పాటు వారి వివరాలను పార్టీ కమిటీల్లో నమోదు చేసేందుకు ఐడీ కార్డులు ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించే సమయంలో కార్యకర్తలకు ఈ కార్డు పార్టీ సభ్యత్వానికి, కమిటీలో వారి బాధ్యతకు గుర్తింపుగా ఉంటుందని పేర్కొన్నారు.పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు, సమావేశాలు, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే కార్యకర్తలను గుర్తించి, పార్టీ వ్యవస్థలో వారికి తగిన ప్రాధాన్యత కల్పించడంలో ఐడీ కార్డులు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. కార్యకర్తల వివరాలు పార్టీ రికార్డుల్లో క్రమబద్ధంగా ఉండేందుకు కూడా ఈ ప్రక్రియ దోహదపడుతుందని చెప్పారు.

-ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షల ఆర్థిక సాయం

పార్టీ కమిటీల్లో నియమితులై ఐడీ కార్డు పొందిన కార్యకర్త ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించే విధానం కార్యకర్తలకు, వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని నాగేళ్ల సాంబశివరెడ్డి, లింగాల రామలింగారెడ్డి తెలిపారు.కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకుందని



పేర్కొన్నారు.అందువల్ల ప్రతి కార్యకర్త తన ఐడీ కార్డును భద్రంగా ఉంచుకోవాలని, అందులో ఉన్న వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. పార్టీ కార్యకలాపాల్లో ఐక్యంగా పాల్గొని గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామస్థాయి కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తకు గుర్తింపు..కుటుంబానికి భరోసా..

వేముల మండలంలో వైఎస్సార్‌సీపీ ఐడీ కార్డుల పంపిణీ

ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షల ఆర్థిక సాయం

వేముల కదిలించే వార్త అక్టోబర్ 02:-

వేముల మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం వేల్పుల గ్రామంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి, మండల పార్టీ పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగేళ్ల సాంబశివరెడ్డి,లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము) మాట్లాడుతూ...వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి సూచనలతో పార్టీ కార్యకర్తలకు ఐడీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పార్టీ నిర్మాణంలో గ్రామస్థాయి కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి కార్యకర్తకు పార్టీ పరంగా ప్రత్యేక గుర్తింపు కల్పించడంతో పాటు వారి వివరాలను పార్టీ కమిటీల్లో నమోదు చేసేందుకు ఐడీ కార్డులు ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించే సమయంలో కార్యకర్తలకు ఈ కార్డు పార్టీ సభ్యత్వానికి, కమిటీలో వారి బాధ్యతకు గుర్తింపుగా ఉంటుందని పేర్కొన్నారు.పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు, సమావేశాలు, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే కార్యకర్తలను గుర్తించి, పార్టీ వ్యవస్థలో వారికి తగిన ప్రాధాన్యత కల్పించడంలో ఐడీ కార్డులు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. కార్యకర్తల వివరాలు పార్టీ రికార్డుల్లో క్రమబద్ధంగా ఉండేందుకు కూడా ఈ ప్రక్రియ దోహదపడుతుందని చెప్పారు.

-ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షల ఆర్థిక సాయం

పార్టీ కమిటీల్లో నియమితులై ఐడీ కార్డు పొందిన కార్యకర్త ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించే విధానం కార్యకర్తలకు, వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని నాగేళ్ల సాంబశివరెడ్డి, లింగాల రామలింగారెడ్డి తెలిపారు.కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.అందువల్ల ప్రతి కార్యకర్త తన ఐడీ కార్డును భద్రంగా ఉంచుకోవాలని, అందులో ఉన్న వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. పార్టీ కార్యకలాపాల్లో ఐక్యంగా పాల్గొని గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామస్థాయి కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





మహిళా స్వావలంబనకు 40 కుట్టు మిషన్లు

-హిజ్ మినిస్ట్రీస్ సేవలకు జీను మణిబాబు ప్రశంసలు

జగ్గంపేట అక్టోబర్ 2 (కదిలించే వార్త) :

జగ్గంపేటలో హిజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.హిజ్ మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ సురేంద్ర కుమార్, నీలు ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో 40 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ విధంగా కుట్టు మిషన్లు అందిస్తూ మహిళలకు అండగా నిలుస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి మండల అధ్యక్షుడు జీను మణిబాబు మాట్లాడుతూ హిజ్ మినిస్ట్రీస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ప్రతి ఏటా కుట్టు మిషన్లు పంపిణీ చేస్తూ పేద మహిళలకు ఉపాధి చూపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. పాస్టర్ సురేంద్ర కుమార్,



నీలు చేస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వెలిశెట్టి బుజ్జి, హరగోపాల్, జిల్లా పాస్టర్ల నాయకులు అధ్యక్షులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, జిల్లా గౌరవ అధ్యక్షులు జోసెఫ్ బెన్నీ, జిల్లా అడ్వైజర్ బిషప్ జాన్ డేనియల్, జిల్లా



ఉపాధ్యక్షులు బిషప్ మీకా, రీజినల్ చైర్మన్ యోబు, రీజినల్ సెక్రటరీ వెలిశెట్టి రాంబాబు, పాస్టర్ లాజరస్ మరియు దీన, మండల అధ్యక్షులు గోరంట్ల కుమార్ పాల్, పాస్టర్ అరుణ్ కుమార్, పాస్టర్ సుదర్శన్ మరియు ప్రియ తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట టీడీపీ కార్యాలయంలో మహాత్మ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

హాజరై నివాళులర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, అక్టోబర్ 2 (కదిలించే వార్త) :

ావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట శాసనసభ్యుడు , టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై, గాంధీజీ, శాస్త్రీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సత్యం, అహింసలతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు గాంధీజీ అయితే, 'జై జవాన్ - జై కిసాన్' నినాదంతో దేశ రైతు, సైనికులకు భరోసా ఇచ్చిన గొప్ప నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి. వారిద్దరి ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా గత పాలకుల లాంటి రాక్షస పరిపాలన వల్ల గ్రామాల్లో ప్రగతి కుంటిపడిందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది" అని ఇటువంటి ప్రభుత్వాలు దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఉంటే గాంధీజీ కలలుగన్న నిజమైన గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తామని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, రాష్ట్ర ఖాదీ చిన్న తరహా పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, మారిశెట్టి భద్రం, తోట రవి, తోట గాంధీ, రేఖ బుల్లి రాజు,



వేములకొండ జోగారావు, యల్లమిల్లి సీఎం, పంచికట్ల రామకృష్ణ యాదవ్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ం

ఉత్తరకంచిలో ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవాలు

ముఖ్య అతిథులుగా మంతెన వెంకటరమణ, ఇళ్ల అప్పారావు, శీరం శ్రీను

ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి ఆదేశాలతో సూపర్‌వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం

ప్రత్తిపాడు,అక్టోబర్ 2 (కదిలించే వార్త) :

ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో 9వ పోషణ మాసోత్సవం-2026, అంగన్‌వాడీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అక్టోబర్ 7వ తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ సీడీఆర్ పద్మావతి ఆదేశాలతో, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి పర్యవేక్షణలో ఉత్తరకంచిలో కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 141 అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడు రోజుల చొప్పున ప్రత్యేక కార్యక్రమాలకు షెడ్యూల్ రూపొందించారు. ఉత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ టీచర్స్,చిన్నారుల తల్లులు, కుటుంబ సభ్యులను కేంద్రాలకు ఆహ్వానించి పోషకాహారం, ఆరోగ్యం, మహిళా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. చిన్నారుల కోసం ఆటలు, చిత్రలేఖనం, పాటలు, చిన్న చిన్న ప్రదర్శనలు వంటి వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్తరకంచిలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాల టీచర్స్, ఆయాలను ఘనంగా సన్మానించారు. ఉత్తరకంచి తాజా మాజీ సర్పంచ్ మంతెన వెంకట రమణ, సుబ్బారారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, జనసేన నాయకులు శీరం శ్రీను ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి అంగన్‌వాడీ సిబ్బందిని అభినందించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధి పొందుతున్న తల్లుల్లో ఇద్దరు, ముగ్గురిని కూడా సత్కరించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు తెలుగు భాషలో కామిక్ పుస్తకంతో పాటు ప్రధానమంత్రి లేఖను అందజేయనున్నారు. చిన్నారుల పోషకాహారంపై కథలు, సంభాషణల రూపంలో సులభంగా అర్థమయ్యేలా ఈ పుస్తకంలో



వివరించారు.చిన్నారులు, తల్లులు, కుటుంబ సభ్యుల్లో పోషకాహారం, ఆరోగ్యం, మహిళా సంక్షేమంపై అవగాహన పెంపొందించడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు

వైకాపా పార్టీ విజయానికి సహకరించండి

-మైనార్టీ నేతలకు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి విజ్ఞప్తి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 2



రానున్న స్థానిక సంస్థల మరియు మున్సిపల్ ఎన్నికలలో వైకాపా పార్టీ విజయానికి సహకరించాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందులలోని పెద్ద మసీదు, జెండా మాను వీధి మరియు బయమ్మతోట యందు మైనార్టీ నేతలతో కలిసి మనోహర్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తూ వైకాపా పాలనలో మైనార్టీ సంక్షేమం సాగిందని రాజశేఖర్ రెడ్డి మొదలు జగన్మోహన్ రెడ్డి వరకు అన్ని విధాలుగా మైనార్టీలకు తోడ్పాటు అందించారని వీటిని దృష్టిలో ఉంచుకొని రానున్న కాలంలో వైకాపా విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ హఫీజ్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, మైనార్టీ నేత నూరుల్లా, మాజీ కౌన్సిలర్ ఖాదర్ బాషా మరియు ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

సైబర్ భద్రత, మహిళలు--చిన్నారుల భద్రతపై ప్రజలకు అవగాహన

-స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు సహకరించాలి

-పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు

పులివెందుల క్రైమ్ కదిలించే వార్త అక్టోబర్ 2



జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు బుధవారం పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి ప్రజలతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, మహిళలు మరియు చిన్నారుల భద్రత, దొంగతనాల నివారణ, రహదారి భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి అంశాలపై రాయలపురం తుమ్మలపల్లె ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల మోసపూరిత ఫోన్ కాల్స్, మెసేజ్లు, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రహదారి భద్రతకు సహకరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ, శాస్త్రి ఆశయాలే సమాజానికి మార్గదర్శకం.

-మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి రమేష్ రెడ్డి

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 2



మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి చూపిన సత్యం, అహింస, నైతికత, దేశభక్తి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాయచోటి బోస్‌నగర్‌లోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి, హిందూపురం పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గాంధీజీ సత్యం, అహింస, సామాజిక సమానత్వం, స్వచ్ఛత వంటి విలువలను సమాజానికి అందించారని శ్రీకాంత్‌రెడ్డి గుర్తుచేశారు. 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో సైనికులు, రైతుల సేవలను గౌరవించిన లాల్‌బహదూర్ శాస్త్రి నిరాడంబరత, నిజాయితీ, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. వారి ఆశయాలను ఆచరణలో పెట్టి సేవాభావాన్ని పెంపొందించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

బ్రహ్మంగారి మఠం మేనేజర్‌గా తిరిగి బాధ్యతలు స్వీకరించిన పి.పి.ఎన్. ప్రసాద్

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త అక్టోబర్ 2



జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం మేనేజర్‌గా పి.పి.ఎన్. ప్రసాద్ శుక్రవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా మరియు మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వామి వారి పరిపూర్ణ ఆంగీకారంతోనే తాను మళ్ళీ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. మఠం అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం ధర్మకర్తల సమక్షంలో ఆధ్యాత్మిక సేవలను నిష్ఠతో కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.

టీడీపీలోకి 200 కుటుంబాల భారీ చేరికలు

కడప అక్టోబర్ 2 కదిలించే వార్త



నగరంలోని 34వ డివిజన్ ఖలీల్ నగర్‌లో టీడీపీ కార్యాలయంలో టిడిపి నగర్ అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, 34, 42 డివిజన్ ఇంచార్జ్ జావిద్ భాష ల ఆధ్వర్యంలో పార్టీ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 200 కుటుంబాలు టీడీపీలో చేరినట్లు నాయకులు తెలిపారు. వారికి మాధవి రెడ్డి, శ్రీనివాసరెడ్డి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కడపలో గాంధీ జయంతి నిర్వహించిన జైరె చారిటబుల్ ట్రస్ట్

కడప, అక్టోబర్ 2 కదిలించే వార్త



కడప నగరంలోని భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను జైరె చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ రాజా ప్రవీణ్ పెండ్లికట్ల పాల్గొని, బుద్ధిమాంద్యం గల చిన్నారులకు గాంధీజీ అహింసా మార్గంలో సాగించిన స్వాతంత్ర్య పోరాటం, ఆయన జీవితం ఆదర్శాల గురించి సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతరం చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి, పిల్లలందరికీ కేకులు, స్వీట్లు పంపిణీ చేశారు. పిల్లలతో కలిసి చిన్నపాటి ఆటలు ఆడిస్తూ వారితో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి శ్రీ బాలస్వామి, ట్రస్ట్ సెక్రటరీ దివ్య వర్షిత మరియు భవిత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను ఆచరిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలి:

-డా. షేక్ నజీముద్దీన్

కడప అక్టోబర్ 2 కదిలించే వార్త



జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు డా. షేక్ నజీముద్దీన్ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ బోధించిన సత్యం, అహింస, క్రమశిక్షణ, ప్రజాసేవ వంటి విలువలు నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల సంక్షేమం, మంచి పాలన, అభివృద్ధి, సేవాభావానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలే ప్రథమ ప్రాధాన్యతగా సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను ఆచరిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

అనాథ పిల్లలకు అన్నదానం చేసిన ఫాతిమా మెడికల్ కళాశాల కరెస్పాండెంట్

కడప, అక్టోబర్ 2 కదిలించే వార్త



ఫాతిమా మెడికల్ కళాశాల ఆసుపత్రి కరెస్పాండెంట్ జునైద్ ఎ. ఖుస్రో జువాదు పుట్టినరోజు సందర్భంగా నగర శివారులోని ప్రకాష్ నగర్ లో గల జె.వై.ఎస్. టి.వై.ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆశ్రమంలోని 120 మంది అనాథ, నిరుపేద పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద పిల్లలతో పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా మెడికల్ కాలేజ్ సిబ్బంది హాస్పిటల్ తదితరులు పాల్గొన్నారు.

వర్మ మృతి దేహానికి నివాళి అర్పించిన టిడిపి నాయకులు మోహన్ మురళి

చిత్తూరు రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 2



వెదురుకుప్పం మండలం గొడుగుచింత గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త వర్మ అకస్మికంగా మృతి చెందారు అయిన మృతి దేహానికి నివాళి అర్పించి వారి కుటుంబానికి 5000 వేలు ఆర్థిక సహయాం అందజేసిన వెదురుకుప్పం టిడిపి నేత స్థానికి మాజీ యం.పి.టి.సి మోహన్ మురళి వర్మ కుటుంబని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మేల్యే డా.వి.యం.థామస్ గారు, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు గారి ద్వారా అన్ని విధాల అదుకుంటామని మోహన్ మురళి తెలిపారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్య నిర్వాహ కార్యదర్శి చెంగాల్రాయలురెడ్డి, యూనిట్ కన్వీనర్ మాజీ ఎంపిటిసి భాస్కర్ రెడ్డి,ఎ.యం.సి డైరెక్టర్ వరప్రసాద్,టిడిపి మండల ఉపాధ్యక్షులు మధు,గొడుగుచింత గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్,పెరుమాళ్ళుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి,కురువికుప్పం గ్రామ కమిటీ అధ్యక్షుడు నాదమునిరెడ్డి, బొమ్మయ్యవల్లి గ్రామ అధ్యక్షుడు వెంకటద్రి నాయుడు,బ్రాహ్మణపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కోదండరెడ్డి,యూనిట్ కో కన్వీనర్ భరత్,క్లస్టర్ కో కన్వీనర్ శ్రీరాములునాయుడు, ఏఎంసి డైరెక్టర్ బాలాజీ రెడ్డి మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, సునీల్ ప్రసాద్ దాము తదితరులు పాల్గొన్నారు

చిత్తూరు R&B గెస్ట్ హౌస్ నందు ఆంధ్రప్రదేశ్ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాల ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా డా. పెదపూడి విజయ్ కుమార్ గారిని

చిత్తూరు రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 2



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యగంధర్ పొన్న మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, SR పురం IT కో-ఆర్డినేటర్ మురుగేష్, గంగాధర నెల్లూరు మండల సీనియర్ నాయకులు శరవణ, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, పాలసముద్రం మండల సీనియర్ నాయకులు చంద్ర, జవాద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ స్వాతంత్రం తెచ్చిన దేశంలో బిజెపి గాడ్సే పాలన

-జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్

-వీఆర్‌పల సమస్యలు పరిష్కరించాలి

-వీఆర్‌పలకుపిఆర్సి అమలు ద్వారా కనీస వేతనం ఇవ్వాలి

-జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్





జగ్గంపేట అక్టోబర్ 2 (కదిలించే వార్త)

భారత దేశ స్వాతంత్ర సాధకుడు మహాత్మా గాంధీజీ 157 వ జయంతి సందర్భంగా స్థానిక జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయంలో గల గాంధీజీ విగ్రహానికి జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర సాధన కోసం మహాత్మా గాంధీ అహింసా మార్గంలో చేసిన కృషిని త్యాగాన్ని కొనియాడారు. భారతదేశానికి స్వాతంత్రం సాధించిన మహాత్మా గాంధీజీని హత్య చేసిన గాడ్సే వారసులు ఆర్ఎస్ఎస్ మరియు బిజెపి చేతిలో భారతదేశం బానిసగా మారిందని, తిరోగమన దిశలో ప్రయాణిస్తుందని బిజెపి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.అదే తహసీల్దార్ కార్యాలయంలో 17 రోజుల నుండి వారి న్యాయమైన కోరికలు తీర్చాలని పిఏసి అమలు చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, పీఏసీ చట్టం ప్రకారం కనీస వేతనాలు సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గ్రామ రెవెన్యూ సేవకులు(వీఆర్ ఏ) చేస్తున్న నిరసన కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సేవకుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం తీర్చాలని లేనిపక్షంలో బాధితుల తరపున కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి వారి డిమాండ్లు నెరవేరేవరకు వారికి తోడుగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, అవసరమైతే వారికోసం ఆమరణ నిరాహార దీక్ష చేసే దానికి వెనుకాడ బోనని శివ గణేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గొంపా కొండబాబు, కాకినాడ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జోడా చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

17 వ రోజుకు వి.అర్.ఏ ల ధర్నా



గండేపల్లి అక్టోబర్ 2 (కదిలించే వార్త):

వి అర్ ఏ ల సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న ధర్నా 17వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా గాంధీ జయంతిని పురస్కరించుకుని గండేపల్లి మండలం వి అర్ ఏ లు మహాత్మా గాంధీ కి వినతి పత్రం సమర్పించారు.వి అర్ ఏ లు తమ ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.పై స్కేల్ అమలు చేయాలని,అర్హత కలిగిన వి అర్ ఏ లకు వి అర్ ఓ లుగా ప్రమోషన్లు ఇవ్వాలి.నామినీ వి అర్ ఏ లను వి అర్ ఏ లుగా నియమించాలి.వి అర్ ఏ ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని, వెంటనే పరిష్కారం చూపాలని వి అర్ ఏ లు కోరారు.

వేలంకలో ఆపరేషన్ త్రిశూల్..ఎన్నికల అవగాహన సదస్సు

-ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

-డీఎస్పీ ఏబీజీ తిలక్

కిర్లంపూడి,అక్టోబర్ 2 (కదిలించే వార్త) :





కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో పంచాయతీ ఎన్నికల అవగాహన సదస్సుతో పాటు ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కిర్లంపూడి ఎస్సై జి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్, జగ్గంపేట సీఐ బి తిరుపతిరావు హాజరయ్యారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని వేలంక రామాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి డీఎస్పీ ఏబీజీ తిలక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, కక్షలు, విభేదాలకు తావులేకుండా సుహృద్భావ వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా గ్రామంలోని యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యకలాపాలు కనిపిస్తే 1972కు సమాచారం అందించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించి కూడా పోలీసు అధికారులు పలు విలువైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గండే కాశీ విశ్వనాథ్, ఇంచెల్లారావు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధీజీ,లాల్ బహుదూర్ శాస్త్రిజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి

-స్వచ్ఛత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు ప్రతి పౌరుడి బాధ్యత

-పాటంశెట్టి సూర్యచంద్ర

జగ్గంపేట,అక్టోబర్ 2 (కదిలించే వార్త)





మహాత్మా గాంధీజీ,లాల్ బహుదూర్ శాస్త్రిజీ జయంతి సందర్భంగా వారి దేశసేవ, క్రమశిక్షణ, త్యాగం, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలను స్మార్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పాటంశెట్టి సూర్యచంద్ర పిలుపునిచ్చారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహాత్మా గాంధీజీ అహింసా మార్గంలో ప్రజలను ఏకం చేసి మహోన్నత పోరాటం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి బాధ్యత ముఖ్యమని ఆయన నమ్మారు. గాంధీజీకి స్వచ్ఛత అనేది కేవలం పరిసరాలను శుభ్రంగా ఉంచడం మాత్రమే కాదు.. మన ఆలోచనలు, మన అలవాట్లు, మన సమాజం కూడా పరిశుభ్రంగా ఉండాలనే గొప్ప సందేశం ఇచ్చారన్నారు.లాల్ బహుదూర్ శాస్త్రిజీ సాధారణ జీవితం, నిజాయితీ, క్రమశిక్షణ, దేశం పట్ల అంకితభావంతో ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. "జై జవాన్ – – జై కిసాన్" అనే నినాదంతో దేశ భద్రతకు సైనికుడి సేవ ఎంత ముఖ్యమో, దేశ ఆహార భద్రతకు రైతు కృషి అంతే ముఖ్యమని చాటిచెప్పారు.అలాంటి మహనీయుల జయంతి రోజున వారి చిత్రాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం మాత్రమే కాకుండా, వారి ఆశయాలను మన రోజువారీ జీవితంలో ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అన్నారు.మన ఇంటి ముందు చెత్త వేయకుండా ఉండటం, చెత్తను తడి చెత్త పొడి చెత్త రూపంలో పంచాయితీ కార్మికులకు అందివ్వడం, మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వేయకుండా చూడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి చిన్న చిన్న చర్యలే పెద్ద మార్పుకు పునాది అన్నారు.నా ఇల్లు శుభ్రంగా ఉంటే చాలు" అనే ఆలోచన నుంచి "నా వీధి.. నా గ్రామం.. నా నియోజకవర్గం.. నా రాష్ట్రం కూడా శుభ్రంగా ఉండాలి" అనే ఆలోచనకు ప్రతి ఒక్కరూ మారాలని సూర్యచంద్ర పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు పారిశుధ్య సదుపాయాలు కల్పించాలని,అధికారులు సమన్వయను వేగంగా పరిష్కరించాలని ,అదే సమయంలో ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రభుత్వానికి సహకరించాలన్నారు.ప్రభుత్వం--అధికారులు--ప్రజలు కలిసి పనిచేసినప్పుడే స్వచ్ఛమైన సమాజం సాధ్యమవుతుందన్నారు.అక్టోబర్ 2ను ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి రోజు స్వచ్ఛతకు అంకితం చేసే సంకల్ప దినంగా మార్చుకోవాలని సూర్యచంద్ర పిలుపునిచ్చారు.గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత మార్గం..

-శాస్త్రిజీ చూపిన క్రమశిక్షణ, నిజాయితీ, దేశభక్తి మార్గం..

మన జీవితాలకు మార్గదర్శకంగా చేసుకొని, మన ప్రాంతాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, మంచి సమాజంగా నిర్మించుకుందామన్నారు."స్వచ్ఛత కోసం ప్రభుత్వం చేసే కార్యక్రమాలకోసం ఎదురు చూడటం కాదు.. స్వచ్ఛతలో మన వంతు బాధ్యతను మనమే నిర్వర్తిద్దాం" అంటూ జగ్గంపేటలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలించి డంపింగ్ యార్డ్ పరిస్థితులను క్షేత్రస్థాయిలో ప్రజలకు చూపిస్తూ ప్రజలను సూర్యచంద్ర చైతన్య పరిచారు.మహాత్మా గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రిజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే వారికి మనం అందించే నిజమైన నివాళి అని సూర్యచంద్ర పేర్కొన్నారు.రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి స్వచ్ఛ జగ్గంపేట నియోజకవర్గం సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలంతా ఆరోగ్యంగా ఆనందంగా జీవిస్తున్నారంటే ప్రధాన కారణం పారిశుద్ధ్య కార్మికులేనని వారిని గౌరవప్రదంగా చూడాల్సిన బాధ్యత మన అందరిదీ అని జగ్గంపేట పారిశుద్ధ్య కార్మికుడు సింహాచలాన్ని సత్కరించారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అవార్డుకు జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఎంపిక

జగ్గంపేట అక్టోబర్ 02 (కదిలించే వార్త) :





రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అవార్డుకు జిల్లా అధికారులు ఎంపిక చేశారు. జిల్లా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించిన పరిశీలనలో ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, ఆవరణలోని ఉద్యానవనం నిర్వహణ, ఆసుపత్రి అంతర్గత పరిశుభ్రత, వైద్య వ్యర్థాల నిర్వహణతో పాటు రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఆయా అంశాల్లో జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణను పరిశీలించిన అనంతరం అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వచ్చదనం, పారిశుద్ధ్య నిర్వహణ, వైద్య వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వడం, రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడం వంటి అంశాలు అవార్డు ఎంపికలో కీలకంగా నిలిచాయి. ఈ ఎంపికపై ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

క్రికెట్ లో జాతీయస్థాయికి ఎదగాలి

-కదిరి అనంతపురం జిల్లాలోని ఒక క్రికెట్ కేంద్రం

-క్రికెట్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి -

-మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్ టి టి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ

రఘురామ్, ఆర్‌డిటి ప్రాంతీయ సంచాలకులు

కదిరి, కదిలించే వార్త, అక్టోబర్ 2 -





రాబోవు రోజుల్లో క్రికెట్లో రాణించి జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి రంజీ క్రీడాకారులు కావాలన్నదే ఆర్డిటి లక్ష్యం అని అందుకోసం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదనిఅనంతపురం జిల్లాలోని ఉత్తమ క్రీడాకారులకు కదిరి ప్రసిద్ధి చెందింది. అని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారుఆర్‌డిటి ఆధ్వర్యంలో కదిరి డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారంప్రతిభాన్వేషణ ఎంపికలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కదిరి ఆర్‌డి రఘురామ్, ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి, సెలెక్టర్లు సాయి కార్తీక్ రావు, విజయ్, ప్రశాంత్ రెడ్డి మరియు షకీర్, ఆర్‌డిటి గ్రాస్‌రూట్స్ కోఆర్డినేటర్ కె. ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఆర్‌డిటి ఈ నూతన చొరవ తీసుకుందని, ప్రతిభాన్వేషణ కోసం కదిరి క్రీడాకారులు సమావేశమవడం ఆనందంగా ఉందని, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి కోచింగ్ శిబిరాలకు పంపుతున్నామని తెలిపారు. కదిరికి ఎంతో మంది రంజీ ట్రోఫీ ఆటగాళ్లు అందారని, టాలెంట్ హంట్ ఎంపికల ద్వారా ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తిస్తున్నామని, గ్రామీణ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు సరైన క్రికెట్ సౌకర్యాలను వినియోగించుకునేలా చూడటానికి మాజీ భారత, ఆంధ్ర ఆటగాళ్లతో కలిసి చీజూా, రాజట్ల శిబిరాల వంటి శిబిరాలను నిర్వహించాలనుకుంటున్నామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించి వారికి మరింత శిక్షణ ఇవ్వడమే మోంచో ఫెర్రర్ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖవీజూా కోశాధికారి ముబారక్, సీనియర్లు నాగరాజ్, అనిల్, దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 90 మంది ఆటగాళ్లు పాల్గొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా 300 మొక్కలు నాటిన టిడిపి నాయకులు

-ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్ లో మొక్కలు నాటే కార్యక్రమం

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 02 :

మహాత్మ గాంధీజీ జయంతిని పురస్కరించుకుని అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్‌లో టీడీపీ నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. 'సేవా మేరా యోగ్ దాన్' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, టిడిపి యువ నాయకుడు బోయపాటి శివరామ్ లు మొక్కలు నాటారు. సుమారు 300 మొక్కలను ఈ పార్కులో నాటారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, వచ్చదనం పెంపొందించడం, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. మహాత్మ గాంధీజీ చూపిన సేవా మార్గాన్ని స్మార్తిగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్ పరిసరాలను వచ్చదనంతో నింపేందుకు మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, టిడిపి యువ నాయకుడు బోయపాటి శివరామ్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, మాజీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నాయకులు సరిపుటి రమణ, బొమ్మినేని శివ, నెట్టెం బాలకృష్ణ, నల్లాని మనోహర్ నాయుడు, సాలక్ష్మీనరసింహ, కేశవ నాయుడు, కాయగూరల శ్రీధర్, కుంచం వెంకటేశులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

-జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ఆదేశాలతో నివాళులు అర్పించి
మహనీయుల సేవలను స్మరించుకున్న పోలీసు అధికారులు

అనంతపురం,క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 02 :

భారత జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చూపిన మార్గం సమాజానికి ఎల్లవేళలా ఆదర్శనీయమని అనంతపురం జిల్లా పోలీస్ యంత్రాంగం పేర్కొంది. గాంధీజీ, శాస్త్రిల జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆర్ ఐ పవన్ కుమార్ , తదితర అధికారులు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యం, అహింసలను ఆయుధాలుగా మలచుకుని గాంధీజీ ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు. 'జై జవాన్ – జై కిసాన్" నినాదంతో దేశానికి నూతన దిశానిర్దేశం చేసిన లాల్ బహదూర్ శాస్త్రి గారి సమర్థవంతమైన నాయకత్వం, నిరాడంబరత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు,



సమాజ సేవకు పోలీస్ సిబ్బంది పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , లక్ష్మినారాయణ, ఆర్ ఎస్ ఐ లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొని నాయకులకు నివాళులు అర్పించారు.

BC ల రిజర్వేషన్ల పైన చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగ సవరణ చేసి 9 షెడ్యూల్ లో చేర్చండి!

-ఇలాంటి డ్రామా లు కట్టిపెట్టాలి, స్థానిక సంస్థ ల తో పాటు చట్టసభ లలో BC లకు 44% రిజర్వేషన్లను అమలు చేయాలి!
-NDA కూటమి ప్రభుత్వంకు, RPS వ్యవస్థాపకులు, పోతుల నాగరాజు డిమాండ్!

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 02 :

దేశంలో 1953 నుంచి దీజ లపై కుట్రలు చేస్తున్నారు. ఈ కుట్రలలో అన్ని రాజకీయ పార్టీలకు భాగస్వామ్యం ఉంది. 1953 లో ఏర్పాటు అయినా కాకా కాలేల్కర్ కమిటీ ఏర్పాటు మొదలు ఇప్పటి హన్సరాజ్ గంగారామ్ అహిర్ కమిటీ వరకు కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తూ ఉంది. ఏ పార్టీ అధికారంలో ఉన్న కూడా ఇలాగే జరుగుతుంది. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మురళీధర్ రావు కమిషన్ నుంచి ఇప్పటి రాజీవ్ రంజన్ మిశ్రా వరకు ఇలా ఎందుకు జరుగుతుంది. దేశం లో 56% దీజ లకు అన్ని రంగాలలో వివక్ష జరుగుతుంది. మరి ప్రతి రాజకీయ పార్టీ ఓట్ల కోసం దీజ ల జపం చేస్తూ, వారికీ అవకాశాలు ఇవ్వడానికి మాత్రం డ్రామాలు ఆడుతారు.

-ఇందులో న్యాయ స్థానాలు కూడా ప్రధాన పాత్ర పోషించాయి. ఎందుకంటే అక్కడ రాజ్యం ఏలుతుంది కూడా ఎవరు అనేది జగమెరిగిన సత్యం.

నిజంగా దీజ లకు చట్టసభ లలో రిజర్వేషన్ ఇవ్వాలి అనేది గత నాలుగు దశబ్దాలుగా దేశంలో మండల్ కమిషన్ నివేదిక అమలు నుంచి జరుగుతుంది. కానీ ఇంతవరకు శూన్యం, అందుకే ఆంధ్రప్రదేశ్ లోను, తెలంగాణ లోను వారు దోపిడి కులాల రాజకీయ నాటకము కోసం ఒక్కోసారి ఒక్కొక్క వినాదం ఇస్తూ మోసం చేస్తున్నారు. ఈ మోసం లో ప్రధాన పాత్ర దీజ్రీ, తెలుగు దేశం, కాంగ్రెస్, వైస్సార్సీపీ, దీ=నా, ల పాత్ర ఎక్కువ ఉంది. వీరికి దీజ లు వల్లకి మోయడం కావాలి, దీజ లను పల్లకిలో కూర్చొనే అవకాశం మాత్రం ఇవ్వరు. ఇది వాస్తవం. దీజ లు ఈ వాస్తవం ను గుర్తించి బహుజన వాదం తోనూ, ద్రావిడ సిద్ధాంతం తోనూ పని చేస్తున్న పార్టీ లను తెలుగు రాష్ట్రము లలో బల వరచి దోపిడి కులాలు ఆడుతున్నా కుట్ర రాజకీయాలను సమాధి చేయాలని డాక్టర్ పోతుల నాగరాజు దీజ ప్రజలకు పిలుపు నిస్తూ, దేశ వ్యాప్తంగా దీజ లకు చట్ట సభ లలోను, విద్యా, ఉద్యోగాలలో, స్థానిక సంస్థ లలోను, న్యాయవ్యవస్థ లోను, కార్పొరేట్ సంస్థ లలోను 44%రిజర్వేషన్ కోసం రాజ్యాంగ సవరణ ద్వారా 9 వ షెడ్యూల్ చేర్చి, న్యాయ పరమైన అడ్డంకులు కూడా లేకుండా దీజ లకు రాజ్యాంగ బద్దమైన, చట్ట బద్దమైన రిజర్వేషన్ల కోసం ఉద్యమం చేయాలని అప్పుడే దీజ లకు న్యాయం జరుగుతుంది అని తెలియ చేస్తూ, వవ డ్రామాలు ఆడుతున్నా పార్టీ లకు కూడా బుద్ది చెప్పే రోజులు దగ్గర లో ఉంది అని హెచ్చరిక చేస్తూ, ఇది దీజ శపథం అని కూటమి పార్టీ లకు,



వైస్సార్సీపీ లకు మీ పతనం ప్రారంభం అయ్యింది అని తెలియ చేస్తున్నాము.

చీని తోటలను కాపాడేందుకు మంత్రి సత్యకుమార్ కీలక చొరవ

-చీనీ రైతులకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు
-హార్టికల్చర్ రైతులకు తక్షణ ఉపశమనం.. ట్యాంకర్ నీటికి రూ.800
-సాగునీటి కొరతతో చీనీ తోటలకు ముప్పు.. రైతులను ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు
-సాగునీటి సమస్యపై మంత్రి చొరవ.. చీనీ రైతులకు ప్రత్యామ్నాయ నీటి వసతి
-తోటలు ఎండిపోకూడదు.. రైతు నష్టపోకూడదు
--- మంత్రి సత్యకుమార్ yadav
-చీనీ తోటలను కాపాడేందుకు ప్రత్యామ్నాయ నీటి వసతి ఏర్పాటు చేయాలి --- మంత్రి సత్యకుమార్ యాదవ్
-హార్టికల్చర్ రైతులకు అండగా మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 02:--

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన సాగునీటి కొరత కారణంగా చీనీతోటలు సహా హార్టికల్చర్ పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ నీటి వసతి కల్పించే దిశగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ చొరవ తీసుకున్నారు. హార్టికల్చర్ రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లిన మంత్రి, తోటలను కాపాడుకునేందుకు తక్షణ ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధర్మవరం నియోజకవర్గంలో చీనీతోటలు సహా వివిధ హార్టికల్చర్ పంటలను సాగు చేస్తున్న రైతులు ప్రస్తుతం సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తోటలకు అవసరమైన సమయంలో నీరు అందకపోతే ఇప్పటికే పెట్టుబడులు పెట్టి పెంచుతున్న పంటలు దెబ్బతినే అవకాశం ఉండటంతో రైతుల్లో





ఆందోళన నెలకొంది. ముఖ్యంగా దీర్ఘకాలికంగా పెంచుతున్న చీనీ తోటలను కాపాడుకోవడం రైతులకు అత్యంత కీలకంగా మారింది. ఈ పరిస్థితిని మంత్రి సత్యకుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, రైతుల పంటలను కాపాడుకునేందుకు తక్షణమే అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ నీటి వనరులను వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా హార్టికల్చర్ అధికారులతో సమన్వయం చేసుకుని తగిన పరిష్కారం చూపాలన్నారు. మంత్రి సూచనలపై స్పందించిన జిల్లా కలెక్టర్, చీనీతోటలు మరియు ఇతర హార్టికల్చర్ పంటలను కాపాడుకునేందుకు రైతులు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసుకునేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు సొంతంగా వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసుకున్న సందర్భంలో, ఒక్కో ట్యాంకర్‌కు రూ.800 చొప్పున చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ మేరకు చెల్లింపుల విధానం, అర్హతలు తదితర అంశాలపై సంబంధిత హార్టికల్చర్ అధికారులతో సమన్వయం చేసి, రెండు మూడు రోజుల్లో అధికారికంగా ప్రొసీడింగ్స్ జారీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. తద్వారా నీటి కొరతతో వంటలను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్న హార్టికల్చర్ రైతులకు తక్షణ ఉపశమన చర్యలు అందుబాటులోకి రానున్నాయి. సాగునీటి కొరత కారణంగా తమకు నష్టం వాటిల్లకుండా తోటలను కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందుబాటులోకి తీసుకురావడం ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఉపయోగకరమైన ప్రత్యామ్నాయంగా నిలవనుంది. జిల్లా స్థాయిలో హార్టికల్చర్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ఈ ప్రక్రియను త్వరితగతిన అమలు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. దీంతో నీటి కొరతను ఎదుర్కొంటున్న చీనీతోటలు, ఇతర హార్టికల్చర్ పంటలను కాపాడుకునేందుకు రైతులకు కొంతమేర భరోసా లభించనుంది.

గాంధీజీకి ఘన నివాళులు.. సేవా సంకల్ప్ అభియాన్‌లో మొక్కలు నాటిన మంత్రి







-గాంధీ జయంతి వేళ పచ్చదనం పెంపునకు మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు
-గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి
-సత్యం.. అహింస.. స్వచ్ఛత.. సేవా భావం గాంధీజీ చూపిన బాటలో సాగుదాం
-మంత్రి సత్యకుమార్ యాదవ్....

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 02:-

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా గాంధీ సర్కిల్ పరిసరాల్లోని డివైడర్లపై మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతీకాత్మకంగా శ్రీకారం చుట్టారు.

-గాంధీజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం...

సత్యం, అహింస, శాంతి, సమానత్వం, సేవాభావం వంటి విలువలను తన జీవితంలో ఆచరించి, యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు.

-స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజ నిర్మాణం...

గాంధీజీకి స్వచ్ఛత, పరిశుభ్రత పట్ల ప్రత్యేకమైన నిబద్ధత ఉండేదని, పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని ఆయన నమ్మేవారని మంత్రి వివరించారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన భారతదేశ నిర్మాణం కేవలం ప్రభుత్వ కార్యక్రమాలతోనే సాధ్యం కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే అది సాకారం అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాలు, గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

-సేవా సంకల్ప్ అభియాన్‌లో మొక్కలు నాటిన మంత్రి...

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా గాంధీ సర్కిల్ డివైడర్లపై మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యమని మంత్రి తెలిపారు. ఒక మొక్క నాటడం అంటే కేవలం మొక్కను నాటడం మాత్రమే కాదని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు బాధ్యత తీసుకోవడమేనని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, వాటిని పెద్ద చెట్లుగా తీర్చిదిద్దేందుకు సంబంధిత అధికారులు, ప్రజలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.

-గాంధీ జయంతి రోజున సేవా సంకల్పం...

మహాత్మా గాంధీ జయంతిని కేవలం నివాళులర్పించే రోజుగా కాకుండా, ఆయన చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, సేవ, సమాజం పట్ల బాధ్యత వంటి విలువలను మన జీవితాల్లో ఆచరించేందుకు సంకల్పం తీసుకునే రోజుగా భావించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా స్వచ్ఛమైన, పచ్చదనంతో కూడిన, ఆరోగ్యకరమైన ధర్మవరం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి గిన్నిస్ వరల్డ్ రికార్డు జ్ఞాపిక అందజేత

పుట్టపర్తి, కదిలించే వార్త, అక్టోబర్ 02 :

రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ అధినేత శ్రీ జగదీశ్ కదమ్ పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ని, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి గిన్నిస్ వరల్డ్ రికార్డు జ్ఞాపికను అందజేశారు. పుట్టపర్తి సమీపంలో నిర్మాణంలో ఉన్న బెంగళూరు--విజయవాడ ఎకనామిక్ కారిడార్ పనుల్లో రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. ఈ సందర్భంగా రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ సాధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు జ్ఞాపికను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి అందజేశారు. రోడ్డు నిర్మాణ రంగంలో సంస్థ సాధించిన ప్రతిష్టాత్మక గిన్నిస్ వరల్డ్ రికార్డు పట్ల పల్లె సింధూర రెడ్డి అభినందనలు తెలిపారు. భారతదేశ నిర్మాణ రంగ ప్రతిభను ప్రపంచ స్థాయిలో చాటిచెప్పేలా ఇలాంటి ప్రతిష్టాత్మక రికార్డులు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశ నిర్మాణ రంగంలో తన సేవలను కొనసాగించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ జయంతి సందర్భంగా అనంతపురం
అర్బన్ టిడిపి నాయకుల నివాళులు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 02 :



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో అర్బన్ నియోజకవర్గం టిడిపి నాయకులు గాంధీజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, సంగా తేజస్విని, బుగ్గయ్య చౌదరి, నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మహాత్మా గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలను, దేశం కోసం ఆయన పాటుపడిన ఆశయాలను స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్మా గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సేవాభావంతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లు, సరిపుటి రమణ, డిష్ నాగరాజు, రాజారావు, వన్నురప్ప, కేశవ నాయుడు, గోపాల్ గౌడ్, కూరగాయల శ్రీధర్, కృష్ణం రఘు, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, వరమేశ్వర్, మాజీ నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్, టిడిపి నాయకులు గోళ్ళ సుధాకర్ నాయుడు, నాగభూషణం, దాదా ఖలందర్, చౌడయ్య, కదరప్ప, నారాయణస్వామి, శివ, ఓబుల్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సత్యం ,అహింస, శాంతి ల ద్వారా విజయానికి సాక్ష్యం మహాత్మ గాంధీ



అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 02 :

అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తన ఆయుధాలు అయిన సత్యం, అహింస, శాంతియుత మార్గాల ద్వారా తుద ముట్టించిన ఘనత గాంధీజీ దేనని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వరిపాలనాధికారి డాక్టర్ మనోజ్, ఆరోగ్య విద్యాధికారి గంగాధర్, సూపరిండెంట్ శ్రీనివాసులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన అనంతపురం గ్రామ దేవత శ్రీ నల్లలమ్మ అమ్మవారీఒడి బియ్యం కార్యక్రమం





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 02 :

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగతున్న ఒడిబియ్యం కార్యక్రమం టౌన్ ఓల్డ్ టౌన్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన శ్రీ నల్లలమ్మ వారికి 28వారం ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీవ వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం భాద్రపద మాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని శ్రీ నల్లలమ్మ అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఓడి బియ్యం పెట్టీనారు 54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు .ఆలయ నిర్వాకులు, కార్యక్రమాన్ని శాస్తోతంగానిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి శ్వేత ,శ్యామల , ప్రసన్న,పల్లవి, సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర,, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం..టీడీపీ సీనియర్ నాయకులు

-మహాత్ముడికి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని







కళ్యాణదుర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 02 :

సత్యం అహింసా మార్గాలతోనే స్వాతంత్ర్యం సాధ్యమవుతుందని నమ్మి అదే మార్గంలో నడిచిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ గారు, అలాంటి గొప్ప వ్యక్తి జయంతి, దేశానికి సైనికుడు, రైతే రాజు అన్న గొప్ప ఆలోచనతో జై జవాన్ జై కిసాన్ నినాదం ద్వారా దేశానికి సైనికులు, రైతులు ఎంత ముఖ్యమో చెప్పిన మరో వ్యక్తి లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా తన స్వగృహంలో మహాత్ముడు, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్ర పటాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు..కళ్యాణదుర్గం ప్రజావేదిక నందు టీడీపీ, కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి గార్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన టీడీపీ సీనియర్ నాయకులు..

సత్యసాయి జిల్లా లో పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధికి
గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే రోడ్డు గొప్ప వరం

-రోడ్డు నిర్మాణంలో గిన్నిస్ రికార్డు సాధించిన రాజ్‌పత్ ఇన్‌ఫ్రా కంపెనీ

యాజమాన్యం తరపున పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరకు ప్రత్యేక అభినందనలు

-గిన్నిస్ రికార్డు షీల్డ్ ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి బహుకరించిన రాజ్ పత్ ఇన్ ఫ్రా సంస్థ















పుట్టపర్తి, కదిలించే వార్త, అక్టోబర్ 2:



పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సహాయ సహకారాలతో సత్యసాయి జిల్లా పరిధిలోని సాదర్లపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న NH-544G బెంగళూరు--విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల్లో అరుదైన ప్రపంచ రికార్డు సాధించిన పుణెకు చెందిన రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థ ప్రతినిధులు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. సాదర్లపల్లి వద్ద చేపట్టిన హైవే నిర్మాణ పనుల్లో 24 గంటల్లో 28.95 లేన్ కిలోమీటర్ల మేర బిటుమినస్ కాంక్రీట్ పనులు పూర్తి చేసి, 10,675 మెట్రిక్ టన్నుల మెటీరియల్‌ను వినియోగించడం ద్వారా ప్రపంచ రికార్డు సాధించినట్లు తెలిపారు. గిన్నిస్ రికార్డు సాధించిన సందర్భంగా సంస్థ తరపున జగదీశ్ కదం, మోహనా జగదీశ్ కదం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, రికార్డు సాధించినందుకు గుర్తుగా అందుకున్న గిన్నిస్ వరల్డ్ రికార్డు షీల్డ్‌ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. సత్యసాయి జిల్లా పరిధిలో ప్రతిష్టాత్మకమైన గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థ ప్రపంచ రికార్డు సాధించడం పుట్టపర్తి నియోజకవర్గానికి, సత్యసాయి జిల్లాకు గర్వకారణమన్నారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన రికార్డు సాధించిన సంస్థ యాజమాన్యానికి, ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది, కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమన్వయం, నాణ్యత ప్రమాణాలతో రికార్డు సమయంలో భారీ స్థాయిలో రహదారి నిర్మాణ పనులను పూర్తి చేయడం అభినందనీయమన్నారు. బెంగళూరు--విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే పూర్తయితే ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడి, పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక అభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థ ప్రతినిధులు, ఇంజనీర్లు, అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆపదలో కుటుంబాలకు ఆర్థిక భరోసా







-ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 44 మందికి రూ.22.97 లక్షల సాయం

-ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఇప్పటివరకు రూ.11.37 కోట్ల ఆర్థిక చేయూత...

-44 మందికి రూ.22.97 లక్షల సాయం.. ధర్మవరం ప్రజలకు ఇప్పటివరకు రూ.11.37 కోట్ల చేయూత

-సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసిల ద్వారా రూ.11.37 కోట్లు..

తాజాగా 44 కుటుంబాలకు రూ.22.97 లక్షల సాయం

-అవసర సమయంలో ప్రజలకు అండగా నిలవడమే ప్రజాప్రతినిధుల బాధ్యత...

-ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో మంత్రి సత్యకుమార్ యాదవ్.....

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 02:

అనారోగ్యం ఒక కుటుంబాన్ని శారీరకంగా మాత్రమే కాకుండా ఆర్థికంగానూ తీవ్రంగా దెబ్బతీసే వరిస్థితుల్లో, చికిత్స కోసం, చికిత్స అనంతరం ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయం వారికి కొండంత అండగా నిలుస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు చికిత్స ఖర్చుల భారంతో మరింత ఇబ్బందులకు గురికాకుండా వారికి అవసరమైన సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నామని తెలిపారు. ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ధర్మవరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అనారోగ్య బాధిత కుటుంబాలకు మంజూరైన సహాయాన్ని వారి చేతికే అందించడం ద్వారా, ప్రభుత్వం ప్రజల ఆరోగ్య అవసరాల విషయంలో తీసుకుంటున్న శ్రద్ధను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.

-44 కుటుంబాలకు రూ.22.97 లక్షల ఆర్థిక సాయం...

ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.22,97,406 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు చికిత్స ఖర్చుల విషయంలో కొంత ఆర్థిక వెసులుబాటు కల్పించడంతో పాటు, కష్ట సమయంలో ప్రభుత్వం తమకు అండగా ఉందనే నమ్మకాన్ని ఈ సహాయం కల్పిస్తుందని మంత్రి తెలిపారు.

-ఇప్పటివరకు రూ.11.14 కోట్ల ఆర్థిక సహాయం...

ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ళీ), లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఖూజ) ద్వారా ఇప్పటికే రూ.11.14 కోట్ల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందించినట్లు మంత్రి వెల్లడించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు చికిత్స ఖర్చులను భరించలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు, అర్హత మేరకు ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

-రూ.11.37 కోట్లకు చేరిన ఆరోగ్య సహాయం...

ఇప్పటికే అందించిన రూ.11.14 కోట్లకు శుక్రవారం 44 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన రూ.22.97 లక్షలను కలిపితే ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఇప్పటివరకు మొత్తం రూ.11.37 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో ఈ నిధులు కీలకంగా నిలిచాయని తెలిపారు.

-కష్టకాలంలో అండగా ప్రభుత్వం...

కుటుంబంలో ఒకరికి తీవ్రమైన అనారోగ్యం వచ్చినప్పుడు వైద ఖర్చులు ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని ఒక్కసారిగా దెబ్బతీస్తాయ అన్నారు. అలాంటి సమయంలో చికిత్స కోసం ఇబ్బందుల పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందించడం కేవల ఆర్థిక సాయం మాత్రమే కాదని, కష్టకాలంలో వారికి ధైర్యాన్ని భరోసాను కల్పించే చర్య అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ సమస్యలను మానవీయ కోణంలో పరిగణనలోకి తీసుకుని, అర్హులై వారికి ప్రభుత్వ పథకాల ద్వారా సాధ్యమైనంత త్వరగా సహాయ అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

-ప్రతి అభ్యర్థనను పరిశీలించి సహాయం...

ప్రజల నుంచి ఆరోగ్య చికిత్సకు సంబంధించి వచ్చే అభ్యర్థనలన పరిశీలించి, అర్హత ఉన్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసీల ద్వారా ఆర్థిక సహాయం అందేలా చర్యల తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రజలు తమక అందుబాటులో ఉన్న ప్రభుత్వ సహాయ మార్గాలను సద్వినియోగ చేసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో కుటుంబాలు ఆర్థికంగ కుంగిపోకుండా వారికి అవసరమైన సమయంలో ప్రభుత్వ అం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

-ఆరోగ్య సంరక్షణకు నిరంతర ప్రాధాన్యం...

ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. వైద్య సేవల విస్తరణతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చికిత్స సమయంలో అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యవరంగ ఎదురయ్యే ఇబ్బందుల పరిష్కారంలో తన వంతు బాధ్యతన నిర్వర్తిస్తూ, అవసరమైన ప్రతి సందర్భంలో వారికి అండగ ఉంటామని సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

గాంధీ జయంతి సందర్భంగా ధర్మవరంలో స్వచ్ఛతా హీ సేవా 2026 కార్యక్రమం









-పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుభ్రత పనులు చేపట్టిన మంత్రి సత్యకుమార్ యాదవ్

-పారిశుద్ధ్య కార్మికుల సేవలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఘన సన్మానం

-గాంధీజీ ఆశయాలను ఆచరణలోకి తెద్దాం.. స్వచ్ఛతకు పెద్దవీట వేద్దాం

-స్వాతంత్ర్య సమరయోధుడికి నివాళిగా.. స్వచ్ఛతా ఉద్యమంలో భాగస్వాములవుదాం

-చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దు.. స్వచ్ఛ ధర్మవరం కోసం చేయి చేయి కలపండి

-గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో స్వచ్ఛతకు శ్రీకారం

-పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది.. గాంధీజీ ఆశయాల సాధనకు మంత్రి పిలుపు....

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 2:--

మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా స్వీకరించి, ధర్మవరాన్ని స్వచ్ఛ ధర్మవరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం ధర్మవరం పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా 2026 కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వయంగా శుభ్రత పనుల్లో పాల్గొని, స్వచ్ఛత పట్ల ప్రజల్లో మరింత అవగాహన, బాధ్యతాభావాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని మంత్రి చాటిచెప్పారు.

-గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా స్వచ్ఛతకు ప్రాధాన్యం...

దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ పోషించిన చారిత్రాత్మక పాత్రను స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరంతో పాటు పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, గ్రామాల అభివృద్ధి వంటి అంశాలకు గాంధీజీ ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే గాంధీజీ ఆశయాలకు నిజమైన నివాళి అనే భావనతో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు.

-స్వచ్ఛత ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు.. ప్రజా ఉద్యమం కావాలి...


దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ ఉద్యమం ద్వారా పరిశుభ్రతను ప్రజా ఉద్యమంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రస్తావించారు. ప్రభుత్వ శాఖలు, మున్సిపాలిటీలు తమ బాధ్యతగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రజల భాగస్వామ్యం లేకుండా సంపూర్ణ స్వచ్ఛత సాధ్యం కాదనే విషయాన్ని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటి పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకునే సామాజిక బాధ్యతను స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు.


-కూరగాయల మార్కెట్‌లో స్వయంగా శుభ్రత పనులు...

గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కూరగాయల మార్కెట్‌లో శుభ్రత పనుల్లో పాల్గొన్నారు. మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తాచెదారం తొలగించడం వంటి పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ప్రజలు నిత్యం వినియోగించే మార్కెట్ ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.

-పారిశుద్ధ్య కార్మికుల సేవలకు మంత్రి అభినందనలు...

ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సేవలను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. ఎండ, వానను లెక్కచేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సేవలందిస్తున్న వారి కృషిని గుర్తిస్తూ కార్యక్రమం అనంతరం పారిశుద్ధ్య కార్మికులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలకు సమాజంలో తగిన గౌరవం, గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.





-చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలి...

ధర్మవరం పట్టణంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండ ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు మున్సివల్ సిబ్బంది సూచించిన ప్రదేశాల్లోనే చెత్తను వేయడంతో పాటు, తడి, పొడి చెత్తను వేరు చేయడం వంటి అలవాట్లను ప్రతి కుటుంబం పాటించాలని కోరారు. వరిసరాల్లో పారిశుద్ధ్యానికి సంబంధించిన ఏవైనా సమస్యలు, లోటుపాట్లు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

-స్వచ్ఛ ధర్మవరం కోసం అందరి భాగస్వామ్యం అవసరం...

ధర్మవరం పట్టణాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ లక్ష్యం కేవలం ప్రభుత్వ యంత్రాంగం కృషితోనే సాధ్యం కాదని, పట్టణంలోని ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు, యువత, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సంస్థలు, వివిధ వర్గాల ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు.

-ప్రజల భాగస్వామ్యంతోనే లక్ష్యం సాకారం...

స్వచ్ఛ ధర్మవరం నిర్మాణంలో భాగంగా రాజకీయ పార్టీల కార్యకర్తలు, సామాజిక సంస్థలు, యువత, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అనే భావనను బలంగా తీసుకెళ్లాలని సూచించారు. సమష్టి కృషితోనే ధర్మవరాన్ని స్వచ్ఛ ధర్మవరంగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని సాకారం చేసుకోవచ్చని పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు పారిశుద్ధ్య కార్మికుల సేవలను గౌరవించడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ధర్మవరం పట్టణాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దే దిశగా సమష్టి కృషికి శ్రీకారం చుట్టడం వంటి సందేశాన్ని మంత్రి ప్రజల్లోకి తీసుకెళ్లారు.... ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, స్థానిక బిజెపి నాయకులు, మున్సివల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

-వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దవీట

-ఘనంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రారంభోత్సవం మరియు డిఆర్‌డిఎ ఖ్రీూలకు ట్రాక్టర్ల పంపిణీ

-పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్,మంత్రి సవిత,జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,పుట్టపర్తి ఎమ్మెల్యే

పుట్టపర్తి, కదిలించే వార్త,అక్టోబర్ ,02:

రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆధునిక యంత్ర పరికరాలను చేరువ చేసి వ్యవసాయాన్ని పండగలా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర మంత్రులు,జిల్లా కలెక్టర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్,మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, మరియు స్థానిక శాసనసభ్యురాలు సిందూర రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు (FPO\T) ఉచితంగా/సబ్సిడీపై ట్రాక్టర్లను మరియు ఇతర యంత్రాలను మంత్రులు, అధికారులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. చిన్న, సన్నకారు రైతులకు కస్టమ్ హైరింగ్ సెంటర్ల (CHC) ద్వారా సరసమైన ధరలకే ఆధునిక యంత్రాలు అందుబాటులోకి వస్తాయి. దీనివల్ల సాగు ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి.సమయానికి కూలీలు దొరకక ఇబ్బంది పడే రైతులకు ఈ యాంత్రీకరణ ఎంతో ఊరటనిస్తుంది. పనులను సకాలంలో పూర్తి చేసుకోవడానికి ఇది తోడ్పడుతుంది.ఖ్రీూల ద్వారా యంత్రాలను సమిష్టిగా నిర్వహించడం వల్ల ప్రతి రైతుకూ ఆధునిక పరికరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయి. ఇది సమయాన్ని, ధనాన్ని ఆదా చేస్తుంది.యంత్రాల ఎంపిక, అద్దె సేవల కేటాయింపు, మరియు నిర్వహణ పద్ధతులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా జరుగుతాయని అధికారులు స్పష్టం చేశారు.ఆధునిక యంత్రాల వినియోగం ద్వారా వంట ఉత్పాదకత పెరిగి, రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని నాయకులు ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసయ్య,సంబంధిత శాఖ అధికారులు, ఖ్రీూ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

రూ. లక్ష కోట్లతో “హార్టికల్చర్ హబ్” -- రాయలసీమ ముఖచిత్రం మార్చే బృహత్తర యత్నం







- రైతులకు బంపర్ ఆఫర్ ‘ఫార్మ్ పాండ్స్’పై 75% వరకు ప్రభుత్వ సబ్సిడీ
- శ్రీ సత్యసాయి జిల్లాలో రూ. 1,600 కోట్లతో ఉద్యానవన అభివృద్ధి
- “రైజింగ్ రాయలసీమ” -- ప్రపంచ పండ్ల రాజధాని (Fruit Bowl) దిశగా అడుగులు
- సూపర్ ఎల్ నినో, కరువు సవాళ్లను తట్టుకునేందుకు డ్రిప్ డ ఉద్యానవన సాంకేతికత
- రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు రూ. 20,000 కోట్లు, రహదారులకు రూ. 5,500 కోట్లు
- సీమలో ఆపిల్స్, డ్రాగన్ ఫ్రూట్ సాగు -- ఉద్యాన పంటల వైపు రైతుల చూపు
- మూడు ప్రభుత్వ శాఖల కలయికతో సమీకృత హార్టికల్చర్ ప్రణాళిక
- పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్,మంత్రి సవిత,జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,పుట్టపర్తి ఎమ్మెల్యే

పుట్టపర్తి, కదిలించే వార్త, అక్టోబర్ 02:

శుక్రవారం గణేష్ సర్కిల్ లోని సాయి ఆరామంలో రాయలసీమ ప్రాంతాన్ని, ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాను వ్యవసాయ, ఉద్యానవన రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచ స్థాయి హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు.

విత్తనం నుంచి మార్కెట్ వరకు రైతుకు అన్ని విధాలా అండ - మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్

మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... రాయలసీమ ప్రాంతాన్ని వ్యవసాయం, ఉద్యానవన రంగాల్లో మరింత అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయి హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గతంలో కరువు కాటకాలు, వలసలకు నిలయంగా ఉన్న రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి నందమూరి తారక రామారావు హంద్రీ--నీవా, తెలుగుగంగ వంటి సాగునీటి ప్రాజెక్టులకు నాంది పలికారని సత్యకుమార్ యాదవ్ గుర్తుచేశారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా పూర్తి చేయడంతో పాటు, కృష్ణా జలాలను రాయలసీమకు తరలించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.

విత్తనం నుంచి మార్కెట్ వరకు రైతుకు అండ

‘సీడ్ టు సేల్ బజార్ తక్’ అనే ఆలోచనతో రైతు పంట సాగు చేసే దశ నుంచి ఉత్పత్తులను మార్కెట్‌లో విక్రయించే వరకు అవసరమైన మద్దతు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (FPO\T), ఈ-నామ్ (e-NAM) వంటి వ్యవస్థల ద్వారా స్థానిక మార్కెట్ల నుంచి అంతర్జాతీయ మార్కెట్ల వరకు రైతులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (PM-KISAN), అన్నదాత సుఖీభవ, కిసాన్ క్రెడిట్ కార్డులు (KCC), డ్రిప్, స్ప్రింక్లర్ సబ్సిడీల ద్వారా రైతులకు ఆర్థిక, సాంకేతిక సహాయం అందుతోందని తెలిపారు.

తక్కువ పెట్టుబడి -- ఎక్కువ దిగుబడే లక్ష్యం

రాయలసీమలో అందుబాటులో ఉన్న వాతావరణ పరిస్థితులు, భూసారం, నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయంతో పాటు ఉద్యానవన రంగాన్ని విస్తరించి, పంటల ఉత్పత్తి నుంచి ప్రాసెసింగ్, విలువ జోడింపు, మార్కెటింగ్, వినియోగుతుల వరకు సమగ్ర వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా రాయలసీమను ‘గ్లోబల్ హార్టికల్చర్ హబ్’గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

2047 నాటికి స్వర్ణాంధ్ర -- వికసిత్ భారత్ లక్ష్యం

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. రాయలసీమలో సాగునీటి వసతుల విస్తరణ, ఆధునిక వ్యవసాయ సాంకేతికత, ఉద్యానవన అభివృద్ధి, మార్కెట్ అనుసంధానం ద్వారా రైతులకు మెరుగైన అవకాశాలు కల్పించడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తున్నామని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

2047 విజన్‌లో భాగంగా రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం -- మంత్రి సవితమ్మ

మంత్రి సవితమ్మ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌తో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని రాష్ట్ర మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ఒకప్పుడు కరువు, వెనుకబాటుతనానికి నిలయంగా ఉన్న రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కృష్ణా జలాల సాధనకు నాంది పలికారని ఆమె గుర్తుచేశారు. ప్రస్తుతం హంద్రీ--నీవా సుజల స్రవంతి, వెలుగొండ తదితర ప్రాజెక్టులతో పాటు కుప్పం, మడకశిర వంటి చివరి ప్రాంతాలకు సైతం సాగునీటిని అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రాయలసీమలో పారిశ్రామిక అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యానవన రంగ అభివృద్ధి సమాంతరంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. కార్ల తయారీ పరిశ్రమలు, ఫైటర్ జెట్ తయారీ వంటి భారీ పరిశ్రమలతో పాటు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. 2047 విజన్‌లో భాగంగా సుమారు రూ.1 లక్ష కోట్ల అంచనా వ్యయంతో రాయలసీమను సమగ్ర హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో సుమారు రూ.20,000 కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు, రూ.5,500 కోట్లు గ్రామీణ రహదారుల అభివృద్ధికి కేటాయించనున్నట్లు వివరించారు.శ్రీ సత్యసాయి జిల్లాలో సైతం రూ.1,600 కోట్లతో హార్టికల్చర్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. రాయలసీమలో ఆపిల్, డ్రాగన్ ఫ్రూట్, మామిడి, దానిమ్మతో పాటు వివిధ రకాల పూల పంటల సాగుకు రైతులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.రైతులు సమూహంగా ముందుకు వచ్చి వ్యవసాయానికి అవసరమైన ఫార్మ్ పాండ్స్ ఏర్పాటు చేసుకుంటే 75 శాతం వరకు, వ్యక్తిగతంగా ఏర్పాటు చేసుకుంటే 50 శాతం వరకు సబ్సిడీ అందించే విధానం అమల్లో ఉందన్నారు. అదేవిధంగా కోల్డ్ స్టోరేజీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, రవాణా వాహనాలకు సబ్సిడీలు, వ్యవసాయ ఉత్పత్తులకు ఎగుమతి అవకాశాలు కల్పించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి సవితమ్మ తెలిపారు. హార్టికల్చర్ రంగాన్ని ఆధునిక సాంకేతికత, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఎగుమతులతో అనుసంధానం చేయడం ద్వారా రాయలసీమ రైతులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు, విలువ జోడింపు, ఆదాయ వృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌తో ఉద్యాన రంగంలో సమగ్ర అభివృద్ధి రైతులు లుగా ఏర్పడి సమిష్టి కృషితో అభివృద్ధి సాధించాలి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ... శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రస్తుతం సుమారు 1.50 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని, రాబోయే ఐదు సంవత్సరాల్లో అదనంగా 78 వేల హెక్టార్లలో (సుమారు 2 లక్షల ఎకరాలు) ఉద్యాన పంటల సాగును విస్తరించేలా ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు ఉద్యాన రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు.

-నీటి భద్రతకు ప్రత్యేక చర్యలు

హంద్రీ--నీవా ప్రాజెక్టు ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులకు నీటిని అందించడంతో పాటు, మడకశిర బ్రాంచ్ కెనాల్ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటల సాగుకు అవసరమైన నీటి భద్రతను కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఖీూాలతో రైతులకు సమిష్టి బలం గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా సంఘాలు విజయవంతంగా పనిచేస్తున్న విధంగానే రైతులు కూడా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (FPO\T)గా ఏర్పడి సమిష్టిగా ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఖీూాల ద్వారా పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవడం, ఆధునిక వ్యవసాయ పరికరాలను సమిష్టిగా వినియోగించుకోవడం, ఉత్పత్తులను పెద్ద మొత్తంలో మార్కెట్‌కు తీసుకెళ్లడం, మెరుగైన ధర పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబిస్తూ, ఖీూాలుగా ఏర్పడి సమిష్టి కృషితో ముందుకు సాగితే శ్రీ సత్యసాయి జిల్లాను ఉద్యానవన రంగంలో మరింత అభివృ చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్ ద్వారా రైతులకు కొత్త అవకాశాలు ఆధునిక సాంకేతికత, మార్కెట్ అనుసంధానం అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రాయలసీమ వ్యవసాయానికి గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కొత్త దిశ -- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాయలసీమ ప్రాంతంలో, ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలో ‘గ్లోబల్ హార్టికల్చర్ హబ్’, ‘ఇండియన్ స్కూల్ ఫర్ అగ్రికల్చర్’ నిర్మాణానికి శంకుస్థాపన జరగడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు హంద్రీ--నీవా, పోలవరం వంటి నీటి ప్రాజెక్టులు ద్వారా ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతుల సాగు ఖర్చులను తగ్గించి, దిగుబడులను పెంచే దిశగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు ఇజ్రాయెల్ సాంకేతికత ఆధారిత డ్రిప్, మైక్రో ఇరిగేషన్, డ్రోన్ టెక్నాలజీ, ప్రిసిషన్ అగ్రికల్చర్ వంటి ఆధునిక విధానాలను రైతులకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా కరువును తట్టుకునే పంట రకాలు, శాస్త్రీయ సాగు పద్ధతులపై రైతులకు శిక్షణ అందించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించే ‘అన్నదాత సుఖీభవ’ పథకం ద్వారా ప్రతి సంవత్సరం సుమారు 43 లక్షల మంది రైతులకు రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలు మామిడి, అరటి, జామ, ద్రాక్ష, దానిమ్మ, బత్తాయి తదితర పంటల ఉత్పత్తితో రాష్ట్రానికి ‘ఫ్రూట్ బౌల్’గా గుర్తింపు పొందాయని పేర్కొన్నారు గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ద్వారా మామిడి పల్ప్, టొమాటో ప్యూరీ, పండ్ల రసాలు తదితర వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు, నాణ్యతా ప్రమాణాల ధ్రువీకరణ ప్రాసెసింగ్, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతులు మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఈ హబ్ ద్వారా రాయలసీమలోని రైతులకు ఆధునిక సాంకేతికత, మార్కెట్ అవకాశాలు, ప్రాసెసింగ్ సదుపాయాలు అందుబాటులోకి వచ్చి వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖాధికారి మాట్లాడుతూ... పంటల ఉత్పాదకత, నాణ్యత పెంచడమే కాకుండా రైతుల ఆదాయాన్ని ద్విగుణీకృతం చేసేందుకు ‘గ్లోబల్ హార్టికల్చర్ హబ్’ ప్రాజెక్టు ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడిస్తూ: జిల్లాలో ఈ ప్రాజెక్టు అమలుకు సుమారు రూ. 1,600 కోట్ల మేర అంచనా వ్యయం కానుందని పేర్కొన్నారు.జిల్లాలోని 32 మండలాలను సమర్థవంతమైన నిర్వహణ కోసం 2 క్లస్టర్లుగా విభజించడం జరిగింది.ఈ ప్రాజెక్టు కార్యక్రమాలను మొత్తం మూడు దశల్లో విస్తృతంగా అమలు చేయనున్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉద్యాన పంటల సాగులో నాణ్యతా ప్రమాణాలు పెరిగి రైతులకు గరిష్ట ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.ఉద్యాన రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ, సాంకేతిక సాగు విధానాల ద్వారా రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ఈ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రధాన లక్ష్యమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,డిఆర్ఓ కొండయ్య,పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,ఉద్యానవన అధికారి జయకుమార్,వ్యవసాయం డిఎఓ కృష్ణయ్య,డిఆర్డిఏ పిడి నరసయ్య,డిఎండహెచ్ఓ ఫైరోజా బేగం,మార్కెటింగ్ ఎడి హాఫిజుల్లా వివిధశాఖల డైరెక్టర్లు, కుటమినాయకులు ,ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710